సంపుటం 12 సంచిక 267 రిజిస్టర్ నం. H 45 స్థాపకము 1925

గోలకొండపత్రిక

19-10-1959 హైదరాబాదు సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు
శుక్రవారం 7 నయాపైసలు

101035

యువకులకు శ్రీమతి గాంధీ సలహా

తైపూర్, అక్టో 18

యువకులయిన నేటి విద్యార్థులే భవిష్యత్ పౌరులు కావున దేశ అవసరాలు తీర్చడానికి వారు సన్నద్ధులు కావాలని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ జబల్‌పూర్ విశ్వవిద్యాలయ విద్యా సంఘ ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ అన్నారు

"నేడు దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నది. పట్టుదల, దృఢనిశ్చయాన్ని యువకులు అలవరచుకొని జీవనరంగంలోనికి దిగాలి అని కోరారు శ్రీమతి గాంధి. సాంఘిక, ఆర్థిక రంగాలలో దేశములో కలుగుతున్న మార్పులను ప్రజలకు వివరించాలని ప్రజాస్వామ్యంలో విజ్ఞాన వంతులగు యువకుల బాధ్యతలు అధికమని అన్నారు."

ఆరవ రేడియో సంగీత సమ్మేళనం

కొత్త ఢిల్లీ, అక్టోబర్ 18

ఈ నెల 24వ తేదిన కొత్తఢిల్లీలోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌లో 6 వ రేడియో సంగీత సమ్మేళనానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తారు- ఈ సమ్మేళన సందర్భంగా శాస్త్రీయ హిందుస్థానీ సంగీత తుది పోటీలలో గెలుపొందిన గాయకులకు బహుమతులు గూడా వంచుతారు- ఆ రోజు ఉదయం 9.30 గంటలకు జరిగే సంగీత కచ్చేరిని ఆలిండియా రేడియో అన్ని కేంద్రాలు రిలే చేస్తాయి.

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు రేడియో కేంద్రాలు సంగీత సమ్మేళన వారాన్ని నిర్వహిస్తాయి-

రాష్ట్ర భూసంస్కరణ బిల్లుపై నవంబరులో తీరిగి పరిశీలన

చైనా తలబిరుసుతనాన్ని మాత్రం ఇండియా సహించదు

టెలివిజన్ గోష్ఠిలో మీనన్ ఉద్ఘాటన

న్యూయార్కు, అక్టో 18

"చైనా తలబిరుసుతనం చూపిస్తే ఇండియా ఎంతమాత్రం సహించదు, ఇబ్బందికర పరిస్థితులు కల్పిస్తే లొంగిపోదు" అని భారత రక్షణమంత్రి శ్రీ వి- కె- కృష్ణమీనన్ యీ రాత్రి ఒక టెలివిజన్ కార్యక్రమంలో ఉద్ఘాటించారు.

గత రెండు మూడేళ్ళుగా బహుళాలున్ని అంతరిక మార్పులవల్ల చావు చైనావారు తాము గుర్తించ జాలకపోయిన నిర్లక్ష్య దృక్పథంవల్ల కావచ్చు-వాళ్ళు వాదేశాన్ని తలబిరుసుతనాన్ని సూచిస్తున్న మాట వాస్తవం. ప్రాచీనమైన మా ఇండియావంటి దేశానికి ఇది గిట్టదు. ఇండియాకు రెండు విధానాలున్నాయి; ఇలాంటి తలబిరుసుతనం సహించదు, ఇబ్బంది పెడితే లొంగిపోదు అని శ్రీ మీనన్ వివరించారు.

మేము మా భూభాగాన్ని వదలుకొనేదిలేదు. ఇతరుల క్లెయిముల్ని మన్నించేది- ఇది సహజమే అని కూడా శ్రీ కృష్ణమీనన్ అన్నారు. అయితే 650 మిలియన్ ప్రజలు [చైనా వారు] స్నేహపూర్వకమైన వ్యవహారాల నుండి దూరమై పోవాలని కూడా మేము ఎన్నటికీ కోరడంలేదని కూడా ఆయన అన్నారు.

గంటసేపు ప్రసారమయిన యీ టెలివిజన్ గోష్ఠిలో ఎలివార్ రూజ్‌వెల్టు కూడా పాల్గొన్నది. బహుళాలైనా వారు తమ జవాబు సమస్యను ఎదుర్కోలేక సరిహద్దుల్ని పెంచుకొంటూన్నారేమో అని ఆమె ప్రశ్నించగా శ్రీ మీనన్ కాదన్నారు. చైనా దురాక్రమణ వైఖరిలో ఎట్టి ఆర్థికతత్వమూ లేదు, మాకు చైనాతో ఆర్థిక పోరాటమూ లేదు అని మీనన్ చెప్పారు.

చైనా యిటీవలి చర్యలన్నీ వారి యువకుల దురాక్రమణ తత్వంమీద వారి పొగరుబోతుతనం మీద ఆధారపడినవే అని శ్రీ మీనన్ అభిప్రాయపడ్డారు. ఆ పరిస్థితి మైనే ఇండియా తరమెట్టలేకకాదు ఇండియా ఏమీ చేయని వారి పట్ల ఇండియా ఏమీ చేయదు కూడా అని శ్రీ మీనన్ చెప్పారు.

ఈనాడు ఏమైనా తనకు సరిపడు ఆర్థిక విధానాన్ని తాను నిర్ణయించుకోగలిగిన స్వాతంత్ర్యం పొంది ఉండాలని శ్రీ మీనన్ మరోప్రశ్నకు జవాబిచ్చారు.

ఇండియాలో కమ్యూనిస్టులతో పోటీ అనే సమస్య ఎంతమాత్రంలేదని కూడా శ్రీమీనన్ యీ టెలివిజన్ కార్యక్రమంలో స్పష్టపరిచారు. ఇండియాలో కూడా కమ్యూనిస్టు పార్టీ ఉంది, కాని అది పరిశ్యాగాని మెజార్టీపార్టీ కాదు. తరువాత మా దేశంలోకి జొరబడి పార్టీని బలపరచాలనుకొనే ప్రయత్నాలుంటే వాటిని తప్పక నిరోధిస్తాం మా ప్రజలకు కమ్యూనిజమే కావాలనిఉంటే వారు అది కోరుకోవచ్చు. వారే నిర్ణయించుకోవాలి అని శ్రీ మీనన్ అన్నారు

సహజీవన విధానం అదొక మైన ఎత్తుగడ అని గాని దానివల్ల ఒక దేశం బాగుపడి మరో దేశంమీద ఆధిపత్యం చెలాయించడం జరుగుతుందని గాని ఇండియా భావించడం లేదని కూడా శ్రీ మీనన్ అన్నారు. అస్తిత్వానికి ఏకైకమార్గమే సహజీవనం. లేకుంటే పోరాటం తప్పదు. సహజీవనమంటే జాతీయ జీవితాన్ని ప్రజాస్వామ్యవిధానాన్ని ప్రవచించడమే అని మీనన్ చెప్పారు.

జోర్డాన్ ప్రభుత్వంపై కు ట్రకేసు: ముగ్గురికి మరణశిక్ష

మరోనల్గురికి జన్మఖైదు

అమ్మాన్, అక్టో 18

హుస్సేన్ రాజు ప్రపంచ పర్యటనలో ఉండగా గత మార్చి నెలలో జోర్డాన్ ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్ర పన్నినారన్న నేరంపై జోర్డాన్ ప్రభుత్వ శాంతి భద్రతల న్యాయస్థానంవారు కొందరిపై కేసుల్ని విచారించి ఒక విలియన్‌కు 7గురు సైనికాధికారులకు మరణశిక్ష విధించారు. మరణశిక్ష విధింపబడిన వారిలో మాజీ సేనాని జనరల్ సాదిక్ కూడా ఉన్నాడు-

తరువాత యీ మరణశిక్షలు ఒక్క ముగ్గురికితప్ప అందరికీ జన్మఖైదుగా తగ్గించబడ్డాయి. మరణశిక్షలు ఖాయమయినవారు జనరల్ సాదే అతని తమ్ముడు సాలే, సివిలియన్ అధికారి డా: రిఫయత్ ఓడేలు.

మరో ఆరుగురు ఆఫీసర్లకు కూడా యీ న్యాయస్థానంవారు తీవ్ర శిక్షలు విధించారు

ఓకినోవా ద్వీపానికి తుఫానువల్ల అమితనష్టం

45 మంది మృతి; 7గంటల్లో 21 అంగుళాల వర్షపాతం!

నాహా [ఓకినోవా] అక్టో 18

నిన్న అత్యధిక వేగంతో ద్వీపానికి తగిలిన తుఫాను తాకిడికి పరి, చెరకు పైర్లకు ఘోరనష్టం వాటిల్లడమే కాక 45 మంది చనిపోయారని ఓకినోవా పోలీసులు నేడు ప్రకటించారు. గాక పోకల పొకర్యాలన్నీ చెడిపోయినందున పూర్తి వివరాలు అందడం కష్టమవుతున్నదట

ఓకినోవా రాజధాని నాహాలో వ్యాపార కేంద్రమంతా బాగా చెడిపోయింది-

ఒక్క ఏడుగంటల్లో 24 అంగుళాల వర్షపాతం రికార్డయింది. యుద్ధానంతర కాలంలో యింతవరకూ ఇదిఅపురూపమైన విషయమే.

నిజామాబాద్ రైతుల స్పెషల్ ట్రయిను రాక

హైదరాబాద్, అక్టోబర్ 18

35 దినాలపాటు భారతదేశములోని వివిధ విజ్ఞానదాయకమగు ప్రదేశాల యాత్ర చేయించి, నిజామాబాదు జిల్లా రైతులు 550 మందిని స్పెషల్ ట్రయిన్ బస్సు తీసుకొనివచ్చినది.

23420 అడుగుల హిమాలయ శిఖర మెక్కిన భారత వైమానికులు

న్యూఢిల్లీ, అక్టో 18

భారత వైమానిక దళానికి చెందిన నలుగురు పర్వతులు యీ ఉదయం గంగోత్రి కేదారనాథ్, బదరీనాథ్ ప్రాంతంలో 23420 అడుగులఎత్తున గల ఒక శిఖరాన్ని చేరుకున్నారు-

ఈ సాయంత్రం బదరీనాథ్ నుండి ఈ సంగతి టెలిగ్రాం ద్వారా తెలుపబడింది. ఈ జట్టుకు ఏర్ కమెడోర్ ఎస్- ఎస్. గోయల్ నాయకత్వం వహించారు-

వచ్చే ఎన్నికల వరకు స్వతంత్రపార్టీ తయారు

ఈమధ్య జరిగే ఉప ఎన్నికలలో పోటీచేసేదిలేదని శ్రీ వి.పి. మీనన్

బెంగుళూరు, అక్టో 18

వచ్చే జనరల్ ఎన్నికలలో స్వతంత్రపార్టీ పోటీచేయగలదని ప్రస్తుతానికి పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలకు జరిగే ఉపఎన్నికలలో తాము పోటీ చేయదలవడంలేదని ఈ పార్టీ మైసూరుశాఖ కార్యదర్శి వి.పి.మీనన్ అన్నారు. స్వతంత్రపార్టీని గ్రామస్థాయినుండి పైవరకు పర్వరచుకొనడంలో నిమగ్నమై ఉన్నట్లు మీనన్ తెలిపారు-

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశ మవగలదని ముఖ్యమంత్రి సూచన

అవసరమైన న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీని పబ్లిక్ విభాగంలో స్థాపించడానికి ప్రయత్నం

మద్రాసు, అక్టో 18

భూసంస్కరణల శాసనానికి సంబంధించి ప్రధానమయిన అంశాల చర్చించుటకుగాను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ పార్టీ నవంబర్ నెల 10, 11 వ తేదీలందు హైదరాబాద్‌లో సమావేశం కావచ్చునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇక్కడ సూచించారు.

భూకమతాల గరిష్ఠ ప్రమాణానికి సంబంధించిన బిల్లు ఒకటి రాష్ట్ర శాసనసభ నెలకు కమిటీ పరిశీలనలో కలదు.

భూకమతపుగరిష్ఠదాయం సాలీనా 5400 రూపాయలుకాక 3600 రూపాయలు వచ్చేదిగా ఉండాలని ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చర్చింపగలదా? అన్న ప్రశ్నకు అవునన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. జాయింటు సెలక్టు కమిటీ ఈవిషయమై తగు సలహాను ఇవ్వగలదన్నారు- ఈ సెలక్టు కమిటీలో కాంగ్రెసు సభ్యులే అధికభాగంకలరు.

భూసంస్కరణల బిల్లు అమలులోనికి వచ్చిన తరువాత వ్యక్తులు ఉంచుకొనే భూకమతాలలో 5400 రూపాయల సాలుపరి గరిష్ఠ నికరాదాయ పరిమితి వర్తించగలదని, భవిష్యత్తులో భూమిని సంపాదించుకొనడానికి ఇది వర్తించబోదని అన్నారు.

బిల్లులో సూచింపబడిన రు. 5400 గరిష్ఠపరిమితి ఏమంత ఎక్కువకాదనే తాము వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నామన్నారు. వ్యవసాయదారులు తమ పిల్లల విద్య, వైద్య మున్నగు అవసరాల తీర్చుకొనడానికి ఈ మాత్రమయినా ఉండాలని, సాలుపరి 3600 రూపాయల ఆదాయం సరిపోదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ విషయాలన్నీ కాంగ్రెస్‌పార్టీ చర్చించగలదు. అదే అంతిమ నిర్ణయాన్ని తీసుకొనగలదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్లానింగ్ కమిషన్ గత సంవత్సరం ఈ బిల్లులోని అంశాల ఆమోదించాయి. ఐతే ప్లానింగ్‌కమిషన్ సూచనను అనుసరించి మిగతా రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోను భూకమతపు గరిష్ఠ నికరపు ఆదాయాన్ని తగ్గించవలసిఉన్నది. దీనిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆలోచించగలదు.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించే ప్రతిపాదన ఇప్పుడు ఏ దశలోకలదు అని విలేఖరులు అడుగగా వివరాల రూపొందిస్తున్నామన్నారు. ఇందు 51 శాతం షేర్ల ప్రభుత్వం ఉంచుకొని మిగతాని ప్రజలకు విక్రయింపబడగలదని దీనికై రు. 27 కోట్లు కావాలని సూచించారు.

గోదావరి మిగులుజలాల వినియోగించుకొనే విషయం దక్షిణ రాష్ట్రాల మండలంగాని లేక కేంద్రంగాని ఆలోచించాలన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. కొనసుకు మిగులుజలాలగూర్చి దర్యాప్తు జరిపించడానికైనా రు. 40 నుండి 50 లక్షలు అవుతాయని యీ ఖర్చును ఒక రాష్ట్రం భరించలేదన్నారు. దక్షిణాది వరుల కలుపుటకు ఒక బృహత్పథకం రూపొందించడం తగునని అన్నారు.

నిజామాబాద్‌లో న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీస్థాపన ప్రతిపాదన కొద్ది నెలలో కార్యరూపాన్ని దాల్చకపోయినచో రాష్ట్ర ప్రభుత్వము ఈ పేపర్ ఫ్యాక్టరిని ప్రయివేటు విభాగములో నిర్ణయింపబడిన కార్యక్రమాన్ని అనుసరించి జరుగగలదు-

సరిహద్దు సంఘటనలు ఇండో పాకిస్తాన్ మధ్య సరిహద్దు ఎల్లలువేయడం సరిహద్దు నదులలో నౌకాయానం చేపలు పట్టుకొనే సౌకర్యాలు ప్రయాణ నిర్బంధాల సడలింపు, ఇండో పాక్ వాణిజ్యం పెంపుదల చర్చనీయాంశాలుగా ఉంటాయి- ఢాకాలో నేడు సంప్రదింపులు మొదలయినవి-

ఢాకాలో ఇండోపాక్ తూర్పు సరిహద్దు సంప్రదింపులు

అవసరమైతే ఒకరోజు షిల్లాంగ్‌కు ప్రయాణం గూడా

ఢాకా, అక్టో 18

ఇండియా-పాకిస్తాన్ తూర్పు సరిహద్దు సమస్యల చర్చించుటకు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు నేటి ఉదయం ఇక్కడికి వచ్చాయి- భారత ప్రతినిధి వర్గ నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ తేజ్ గ్రామ్ విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీలో తాము సంప్రదింపులను ప్రారంభించిన సంప్రదింపుల పందర్భంగానే ఇక్కడ తాము చర్చించగలమన్నారు- తాము ఏ సరిహద్దు స్థలాన్ని చూడబోవడం లేదని అట్టి అవసరం ఏదీ లేదన్నారు- ఉభయ దేశాలమధ్య ప్రయాణ సౌకర్యాల గూర్చి ఒకరు ప్రశ్నించగా తాము దాన్ని చర్చించుటకు రాలేదని బదా సంప్రదింపుల ధోరణినిబట్టి అంతా ఆధారపడి ఉంటుందని అన్నారు-

వెలుగు, నూన్ ఒప్పందానికి సంబంధించినంతవరకు అది అమలులోనే ఉన్నదని దానిని సరిగా అమలు జరుపడమే అభిలషణీయమని స్వర్ణ సింగ్ తెలిపారు-

అక్టోబర్ 22 వరకు ఢాకాలో ఈ చర్చలు జరుగుతాయి- అవసరమైతే షిల్లాంగ్‌కు ఒకరోజు వెళ్ళడం ఢిల్లీకి 22 వరకు తిరిగి చేరుకోవడం ప్రస్తుతం నిర్ణయింపబడిన కార్యక్రమాన్ని అనుసరించి జరుగగలదు-

దీపావళికి ముందు నెల జీతం

ఇవ్వాలని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్, అక్టోబర్ 18

ప్రభుత్వోద్యోగులకు ఉపాధ్యాయులకు ఈ నెల 31 వ తేదీ దీపావళి పందర్భంగా జీతమన్నా ముందుగా ఇవ్వాలని లేక అప్పయినాయివ్వాలని ప్రభుత్వానికి అఖిలభారత ప్రాథమిక పాధ్యాయుల ఫెడరేషన్ ప్యాట్రన్ వి- శేషయ్య సూచన చేశారు- పూర్వ హైదరాబాద్ ప్రభుత్వ కాలంలో ఇట్టి సాంప్రదాయముండేదని తెల్పుతున్నారు వీరు-

ఏకైక డెమోక్రాటిక్ సోషలిస్టుపార్టీ

దేశానికి అవసరమని శ్రీ ఆర్. ఎన్. త్రిపాఠీ

నైనిటాల్, అక్టోబర్ 18

సోషలిస్టుయూనిటీపార్టీ వాయకుడు యు. పి. శాసనసభ డిప్యూటీ స్పీకర్ అగు శ్రీ ఆర్. ఎన్. త్రిపాఠీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాన్ని పర్వరచగల ప్రతిపక్షం అవసరమని, ఇందుకై ఒక డెమోక్రాటిక్ సోషలిస్టు పార్టీని పర్వరచాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో వీరు కాంగ్రెస్ సంస్థలోను, బయటను ద్విముఖంగా ప్రజాస్వామ్య శక్తులు పోటీని ఎదుర్కొనవలసివస్తున్నదని అన్నారు. స్వతంత్రపార్టీ రూపంలో ఉన్నది కాంగ్రెసువాదులేనని త్రిపాఠీ అభిప్రాయపడినారు.

చంద్రగ్రహపు రెండవ భాగపు ఫొటో

మాస్కో, అక్టో 18

భూమి నుండి కాన్పించని చంద్రగ్రహపు రెండవ వైపు ఫొటోను సోవియట్ అంతర్గ్రహ వ్యోమనౌక తీయగలిగినదని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించినది

ఢిల్లీకి నేపాల్ ఉపప్రధాని రాక

కొత్తఢిల్లీ అక్టో 18

నేపాల్ ఉపప్రధాని జనరల్ సుంధర్ షంషీర్ స్వంతపనిపై ఢిల్లీకి నాల్గు రోజుల క్రితం వచ్చారు. నిన్న వీరు ప్రధాని నెహ్రూను కలిసి 40 నిముషాలు సంప్రదించారు- వీరు 20 వ తేదీన భాట్మండూ వెళ్ళుతారు-

ఇండో-చైనా సరిహద్దు వివాద పరిష్కారం

త్వరితంగా సంప్రదింపులద్వారా జరగాలని అంతా కాంక్షిస్తున్నారని అజయఘోష్

కొత్తఢిల్లీ, అక్టోబర్ 18

పెకింగ్‌లో తాము కలసిన ప్రతి ఒక్కరూ ఇండియా-చైనా సరిహద్దు వివాదం వీలయినంత త్వరగా సంప్రదింపులద్వారా పరిష్కృతం కావాలని కాంక్షించారని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అజయఘోష్ అన్నారు.

చైనా ప్రజా రిపబ్లిక్ పదవ వార్షికోత్సవానికి వెళ్ళిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గానికి శ్రీఘోష్ నాయకత్వం వహించారు- అక్కడి నుండి మాస్కోవెళ్ళి నేడే తిరిగి వచ్చారు.

ఘోష్ మాస్కోకు తాము వేరుగా, వైద్యపరీక్ష నిమిత్తం వెళ్ళామన్నారు' పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులు చైనీస్ నాయకులతో తాము జరిపిన సమావేశాల విశేషాలను తెలుపుమని కోరగా ఘోష్ నేటుంగ్‌ను చైనా రిపబ్లిక్ అధ్యక్షులు లీషావ్ చీని ప్రధాని చౌఎన్‌లేను తాము కలిశామని చెప్పారు.

"ఉభయ దేశాల సరిహద్దు వివాదం వీలయినంత త్వరలో సంప్రదింపుల ద్వారా పరిష్కృతంకావాలని మేము కలసిన ప్రతి ఒక్కరూ కాంక్షించారు. అదే నేను చెప్పగలిగినది" అనిఅన్నారు అజయఘోష్ మాస్కోలో పోవియట్ నాయకులతో ఈ వివాదం ప్రస్తావనకు వచ్చినప్పుడు వారుగూడా ఇట్టి అభిప్రాయాన్నే వెల్లడించారన్నారు.

ఐతే ఈ వివాద పరిష్కారానికి సంప్రదింపులకు చైనా ముందుకు వస్తుందా? అని ఒకరు అడుగగా ఇట్టి అంశాలన్నీ ఉభయప్రభుత్వాలు తెల్సుకోవాలి కాని వానిని మాతోచర్చించడం జరుగదు; అది సముచితంకాదు కూడా అని అన్నారు.

ఈ సంప్రదింపుల గూర్చి ఉభయ ప్రభుత్వాలమధ్య చాలా ఉత్తరప్రత్యుత్తరాలు నడచాయని పెకింగ్‌లోని భారత రాయబారి దీనినిగూర్చి బాగా ఎరుగునని అన్నారు ఘోష్ సంప్రదింపులు త్వరలో ప్రారంభం కాగలవనే తాము ఆశిస్తున్నామన్నారు.

ఆహారసమస్యపంపకం ప్రధానమైనది కాదు

దేశంలో చాలినంత ఉత్పత్తిలేదని శ్రీ హాషిం ప్రేమ్‌జీ

హైదరాబాద్, అక్టో 18

భూకమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం లేక సహకార వ్యవసాయం ఆహారోత్పత్తిని పెంచలేవని అఖిల భారత ఆహార ధాన్యాల వ్యాపారస్తుల ఫెడరేషన్ అధ్యక్షులు ఎం-ఎం-హాషిమ్ ఇక్కడ పేర్కొన్నారు.

ప్రస్తుత వ్యవసాయ వ్యవస్థలో మార్పులు చేయడంవలన ఆహారోత్పత్తి ఇంకా దెబ్బతినగలదని వీరభిప్రాయపడినారు. వ్యవసాయదారులకు తోడ్పడేందుకు పథకాలు వ్యవసాయ పరికరాలు ఎరువుల సరఫరాకు సేవా సహకార సంఘాలు స్థాపించవ తమకు అత్యంతరంలేదని అన్నారు. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వము చేపట్టడం వలన ఇన్నాళ్ళ నుండి పని చేస్తున్న వ్యాపారవ్యవస్థనిన్నాశనం కాగలదని దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల అమ్మకం వ్యాపారములో మూడు లక్షల మంది వ్యాపారస్తులు కలరని వీరి వృత్తి దెబ్బతినగలదని ప్రేమ్‌జీ సూచించారు.

ఇప్పుడు దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య పంపకంకాదని, ఉత్పత్తి అని తగినంత ఆహార ధాన్యాల ఉత్పత్తికై దొడ్డపద్ధతి సేద్యము జరుగాలని వీరన్నారు 1966 వరకు దేశఆహారోత్పత్తి నూరు మిలియన్ టన్నులకు పెరుగగలదు. ఇప్పుడు ఆహారోత్పత్తి 70 మిలియన్ టన్నులున్నది. మూడవ ప్రణాళికాంతము వరకు దేశ జనాభాగూడా 80 మిలియన్లకు పెరుగగలదు.

ఆహారోత్పత్తిని పెంచడానికి పేద్దపు భూమిని పెంచాలనీ, నీటి పారుదల సౌకర్యాలను పెచ్చించాలనీ, పశువుల అభివృద్ధి చేయాలనీ వ్యవసాయోత్పత్తులకు తగు ధరలు ఉండాలనీ, పంటలు పశువులకు ఇన్స్యూరెన్సు సౌకర్యాన్ని కల్పించాలనీ వ్యవసాయ పరికరాలను మేలిరకం విత్తనాలను రైతులకు అందించాలనీ శ్రీ ప్రేమ్‌జీ పేర్కొన్నారు.

మూడవ ప్రణాళికలో ప్రభుత్వం వ్యవసాయ విభాగానికై రు. 2 వేల కోట్ల కేటాయించాలని చిన్న నీటి వనరుల ప్రభుత్వం బాగా అభివృద్ధి పరచాలని వీనిపై ఎక్కువ శ్రద్ధను కనబరచాలని కోరారు. రైతులకు పరిమైన పంట చెరుకు లభించక పేడలో చాలాభాగం పంట చెరుకుగా ఉపయోగమవుతున్నదని వీరన్నారు. ఉత్పత్తి పెరిగేందుకు ధరలు లాభసాటిగా ఉండాలన్నారు.

పాల ఉత్పత్తి పోటీలు

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ స్థలాలలో

విజయవాడ, అక్టోబర్ 18

ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగపు గో సంవర్ధన సమితి ఆధ్వర్యంలో ఒంగోలు, మర్రి తెగల పశువుల పాల ఉత్పత్తి పోటీ నిర్వహింపబడగలదు-

ఈ పోటీలో ప్రథమ బహుమతిరు- 2 వేలు రెండవ బహుమతిరు- 5 వందలు- ఇవి నగదు రూపంలో ఇవ్వడంకాక మెరిట్ సర్టిఫికెట్లు గూడా పోటీలో గెలుపొందినవారికి ఇవ్వబడుతవి- గుంటూరులో ఈ పోటీలు అక్టోబర్ 26, 27 తేదీలందు విజయవాడలో అక్టోబర్ 28, 29 తేదీలందు హైదరాబాద్‌లో నవంబర్ 1, 2 తేదీలు ఒంగోలులో నవంబర్ 3, 4 తేదీలు మండపేటలో నవంబర్ 5, 6 తేదీలలో జరుగుతవి-

పెద్ద ఆహార మండలాల నిర్మాణం

ఉన్నత స్థాయిలో పరిశీలన

కొత్త ఢిల్లీ, అక్టోబర్ 18

కేంద్ర ఆహార మంత్రి ఎస్- కె- పాటిల్ చేసిన విశాల ఆహార మండలాల ప్రతిపాదన నేడు రెండు ఉన్నత స్థాయి సమావేశాలలో పరిశీలింపబడినది ఈ రెండు సమావేశాలకు ప్రధాని నెహ్రూ హాజరయినారు- ఒకటి అధికార స్థాయిలో జరిగినది- దీనికి ప్లానింగ్ కమిషన్ సభ్యులు దాని చైర్మన్ చైర్ వి- టి- కృష్ణమాచారిగూడా హాజరయినారు- రెండవ సమావేశం ఆహార వ్యవహారాల పరిశీలనకు ఏర్పాటు చేయబడిన అన్ని పార్టీల సలహా కమిటీ-

శ్రీ పాటిల్ బొంబాయి, రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లో ఒక మండలంగాను పశ్చిమ బెంగాల్ ఒరిస్సాలు మరో మండలంగాను ఏర్పరచదలుస్తున్నారు మిగతా ఆహార మండలాలు యథాప్రకారంగానే ఉంచబడగలవు.

ఐతే ఈ విషయమై ఇంకా ఒక నిర్ణయానికి రావడం జరుగలేదు- ఈ ప్రతిపాదన మళ్ళీ పరిశీలింపబడుతుంది.

బాణ సంచాల తయారీలో ప్రేలుడు

నల్గురికి తీవ్రంగా గాయాలు

మూడ్, అక్టోబర్ 18

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో గల లోనాన్ పట్టణంలో బాణ సంచాలు తయారు చేస్తుండగా పెద్ద పేలుడు సంభవించి నల్గురు తీవ్రంగా గాయపడినారు-

మాకప్‌సెషన్ కూపన్లు మరు కొన్నట్లయితే
ఉత్తమమైన క్లీనింగ్‌పౌడరు అరేజ
స్నోస్+ డిస్కౌంట్
మకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

కరాచిలో ఆర్థిక సంప్రదింపులపూర్తి

తిరిగి నవంబర్ అంతంలో ఢిల్లీలో మంత్రివర్గస్థాయి చర్చలు

కరాచి, అక్టో 18

భారత-పాకిస్తాన్ ప్రభుత్వాలు నేడు విడుదల చేసిన సమష్టి ప్రకటనలో యీ నెల 15 నుండి 18 వరకు కరాచీలో జరుపబడిన ఆర్థిక సంప్రదింపులు చాలాఅంశాలను స్పృశించాయని మంత్రివర్గ సాయిలో నవంబర్ ఆఖరులో ఢిల్లీలో జరిగే చర్చలు ఆర్థిక వ్యవహారాల పరిష్కారానికి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నది-

కరాచీలో జరిగిన సంప్రదింపుల్లో ఒక దేశంనుండి మరో దేశానికి రావలసిన బాకీలు పరిశీలింపబడినవి. ఢిల్లీలో నవంబరు ఆఖరులో జరిగే ఆర్థిక సంప్రదింపులలో విభజింపబడిన బెంగాల్, పంజాబ్, అస్సాంరాష్ట్రాల ఆర్థికవివాదాలు పరిష్కరింపబడగలవు.

కరాచీలో వేడుఉభయప్రభుత్వాల ప్రతినిధివర్గాలు మూడున్నర గంటల సేపు సంప్రదింపులు జరిపాయి. ఈసంప్రదింపుల తరువాత భారతప్రతినిధివర్గం న్యూఢిల్లీకి వెళ్ళిపోయినది. ఈ వాల్గు రోజులు ఉభయ దేశాల ప్రతినిధులు మొత్తం 20 గంటలపేపు చర్చలు జరిపారు. ఇండియా పాకిస్తాన్‌ల ఉభయవాటి అప్పును ఎంతో తేల్చుటకు ఈ చర్చలో, చాలావరకు ప్రయత్నం జరిగింది.

101035

గోలకొండ గ్రంథాలయం

సంగీత ప్రథమ బోధిని

రచన:- శ్రీ ఏకా సుబ్బారావు, పరిష్కరణ: శ్రీ ఏకా సుబ్బారావు గుంటూరు. వెల:- రూ. 2-0-0.

శ్రీ ఏకా సుబ్బారావు రచించిన ఈ సంగీత గ్రంథము సంగీత విద్యార్థుల కర్థంకాక తోడయుక్తమయినది. ముఖ్యముగా ప్రభుత్వము వారి "లోయరు పరీక్ష"కు చదువువారికి చాల సహాయకారి.

గ్రంథకర్త గ్రంథ ప్రారంభమున "అభాషణ"లో ఉదాహరించినట్లు సంగీతము గురు శుశ్రూష చేతగాని అభ్యసించుటయే కాక గాంధర్వ విద్య. దానిని గ్రంథ సహాయమున సాధింపబూనుటే పాపపనము. ఈ గ్రంథమున నిలబడు పనుపరిచిన ముద్రింపబడిన స్వరగీత పర్వాదులను అడ్డేక్రమమున గురుముఖతః అభ్యసించుటయే శ్రేయస్కరము.

తమ మున్నుడి యందు శ్రీ శాస్త్రి బాధుని శివరావు మదివినట్లు. ఈ సంగీత ప్రథమ బోధినియందు, మాత్రాకాలములను, ఆయా కాళసంజ్ఞలను, ప్రతి రచనకును కాళము చేయు విధానమును అతిస్పష్టముగా నీయబడినవి- పర్వములు పై కాలమునపాడు విధానము మరింత మగుపట్లు వ్రాయబడినది.

ఈ గ్రంథమునందలి మరికొన్ని ప్రత్యేకతలు [1] 35 కాళములకును సంజ్ఞలు, కాళ నామములు సూక్ష్మముగ బోధపడువట్లుగా నీయబడినవి.

[2] రాగలక్షణములు అతి సుబోధకముగ, సాంప్రదాయ మెరిగి రచించినట్లు తెలియుచున్నది. ఉదాహరణకు శంకరాభరణము, కల్యాణి, లీలహరి రాగముల లక్షణములను వాయుటలో శంకరాభరణమున ఋషభ గ్రహ వాదిత్వమును అరోహణమున నొక్కిపట్ట వలెనను, కల్యాణి రాగమున ప్రతి మధ్యమము లేకయే రాగస్వరూపమును ధ్వనింపజేయవచ్చునను విధానము రాగమున అవరోహణమున సంగమ కాలమందు వనిదవమగ-అను ప్రయోగము సైకికి నిపాదమే పలుకుచున్న దవటయు గమనార్హములు.

మగమ సంగీతమను ప్రకరణమున మనపాత పదములలో కొన్ని పాటలను నొప్పెనములో నిచ్చినారు. కోలాటపాటలు, అభినయగీతము, జాతీయ గీతములు, కిండర్‌గార్టెన్ పాటలు జానపద గేయములు, మంగళ హారతులు, జానపద మొదలయిన పాటల నన్నిటిని ఈ గ్రంథమున పరిచురి చుట చక్కటి మానవ ప్రయత్నముగా నున్నది.

గ్రంథము చివర కొన్ని పారిభాషిక పదముల పట్టిక ఈయబడినది.

కొన్ని లోపములు ఈ గ్రంథమందు లేకపోలేదు- తమ "అభాషణ"లో గ్రంథకర్త పంగీత పండితమ్మన్యుల సహకారము కావలెనని కోరిరి పండితమ్మన్యులను శబ్దమునరియైనదికాదు- కొన్ని అచ్చుతప్పులు ఈ గ్రంథమందు దొరలినవి. తప్పులు పట్టికనయినచేర్చిన బాగుండెడిది ఐదవ కూర్పు వందయిన అలోపములను సరిచేసుకొందురుగాక!

అన్నివిధముల ఈ "సంగీత ప్రథమ బోధిని" విద్యార్థులు కువయుక్తమయినదియు, సుబోధకమై, అవసరమైన వివరములు లేక విషయప్రాధాన్యము కలిగియున్నది. ఈ చక్కని పుస్తకమును సంగీత విద్యార్థి లోకమున కందించిన శ్రీ ఏకాసుబ్బారావు గారభినందనీయులు- సంగీత విద్యార్థులు ఈ గ్రంథమును జదివి లాభమునొందుదురుగాక! [ఉపరిష్ట].

చిత్రసీమ

ఈ వారాంతంలో విడుదలైన ఫిల్మ్స్ డివిజనువారి వార్తాచిత్రంలో మహాత్మాగాంధి 90వ జయంతి సందర్భంగా రాజఘాటులో జరిగిన స్మారకోత్సవాలు చిత్రించబడ్డాయి. సౌరాష్ట్రలో రాష్ట్రపతి పర్యటన, బొంబాయికి ప్రధాన మంత్రి ఆగమనం, శ్రీ అరవిందఘోష్‌ను మరో 32 మందిని 50 ఏళ్ళ క్రితం విచారించిన అలిపూర్ కోర్టులో స్మారక ఫలకాన్ని ఆవిష్కరించడం, కేరళలో ఓటరు సందర్భంగా నడిపిన పడవపోటీలను యీ వార్తా చిత్రంలో చూడవచ్చును- మంచు దిబ్బలను పగలగొట్టే రస్కన్ ఆణుశక్తి చోదిత నౌక ఏ విధంగా పనిచేసేది కూడా ఈ వార్తా చిత్రంలో చూడవచ్చును.

....

ఫిల్మ్స్ డివిజను వారు న్యూఢిల్లీలోని మెస్సర్స్ ఇన్ఫర్మేషన్ ఫిల్మ్స్ ద్వారా "రోడ్డు రవాణా" అనే పేరుతో ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి రవాణా కమ్యూనికేషన్లను ఇతివృత్తముగా తీసుకున్నారు. దానిని దేశవ్యాప్తంగా అక్టోబరు 9 న విడుదల చేశారు. భారత దేశంలోని రోడ్డు రవాణా వ్యవస్థను సమగ్రంగా ఇందులో చిత్రించడం అయింది. ఇటీవల భారత దేశంలో మోటారు వాహనాలకు వచ్చిన ప్రాముఖ్యాన్ని గూడా ఇందులో వివరించారు.

... ...

హైదరాబాద్‌లోని సారథి స్టూడియోస్‌లో తీయబడిన "భాగ్యదేవత" చిత్రం ఆంధ్రలో 23 న విడుదలవుతున్నది, ఐంట నగరాల్లోను తెలంగాణ కేంద్రాల్లోనూ దాన్ని దీపావళికి విడుదల చేయదలుస్తున్నారు.

గుంటూరులో డైరీ ప్లాంటు ప్రారంభోత్సవం

త్వరలో వరంగల్, చిత్తూరు నగరాలకు కూడా పాల సరఫరా పథకాలు

గుంటూరు, అక్టో 18

"సహకార సంఘాలలో చేరితేనే ఎరువులిస్తాం. అప్పులు యిస్తాం అని అనరాదు. అలా అన్నారుఅంటే అందులో రాజకీయాలు ప్రవేశించినవని అర్థం. రాజకీయోద్దేశాలతో ఆసంఘాలను చూడరాదు. రాజకీయాలకుసంస్థలను దూరంగా ఉంచాలి. సహకార సంస్థలు అభివృద్ధికి రాగూడదని అనేవాళ్ళుకేళంలో ఉన్నారు. కనుకజాగ్రత్తగా వ్యవహరించాలి" అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ వి- తిమ్మారెడ్డి ఇక్కడ ఈవారంలో పాల పరిశ్రమకేంద్రం డయిరీప్లాంటును ప్రారంభిస్తూఅన్నారు. శ్రీ కె.వి-రెడ్డి సభాధ్యక్షత వహించారు.

జాయింటు రిజిస్ట్రార్ శ్రీ చంద్రశేఖరం మాట్లాడుతూ పాల సరఫరా అనేది ఈనాడు గ్రామీణ సమన్వయగానాక నగరాలకు సంబంధించిన పనిగా తయారయిందనీ, అందుకుగాను "సహకారసంఘాల ద్వారా పాల సరఫరాపనిని తగిన పట్టుదిట్టాలతో చేయటానికి పూనుకోవటం జరిగిందనీ, ఆ సందర్భంలో మొట్ట మొదటిది కర్నూలులో పెట్టబడిందనీ, రెండవదిఇక్కడ నెలకొల్పబడుతున్నదని అన్నారు.

వరంగల్, చిత్తూరు మొదలయిన నగరాలలో గూడా ఇలాంటిఏర్పాట్లు జరుగనున్నవని ఆయన తెలిపారు వ్యవసాయ దారులు, కొనుగోలుదారులు కలిసి సహకార సంఘాలను ఏర్పాటు గావించుకొని వానిద్వారా తమకార్యకలాపాలను నెరవేర్చుకొంటూ తమ అవసరాలనుతీర్చుకొంటుంటే ప్రభుత్వ పర్యేయం అనేది అప్పుడు ఉండడం కావ్యంకాదనీ. ఏదయినా అవినక్రమముగా పనిచేయటానికి అందరూ అన్ని విధాల సహకరించాలని అన్నారు.

యూనియన్ నివేదిక

గుంటూరు సహకార పాలసరఫరా యూనియన్ అధ్యక్షులు డా॥ వి- వీరయ్య చౌదరి యూనియన్ నివేదిక అందజేశారు

"1955-56 లో సహకార సంఘములు రిజిస్టారు ప్రభుత్వానికిసమర్పించిన పథకం ప్రకారం గుంటూరు, విజయవాడ, కర్నూలు, రాజమండ్రి, విశాఖపట్నం నగరాలలో ఈ సంఘాలు నెలకొల్పబడటం జరుగుతుంది. వ్రణమంలో కర్నూలులో పెట్టారు సంఘాన్ని యిప్పుడు గుంటూరులో పెట్టారు- ఈనెలఘం 28-9-54 న రిజిస్టరు అయింది- 12-11-54నుంచి ఇది పని చేయ వారంభించింది- గుంటూరు దానిచుట్టూ 25మైళ్ళ లోపల ఉన్న గ్రామాలకు ఈ కేంద్రం నుండి పాలుసప్లయి అవుతవి 1954-56లో ఈపాల కేంద్రంలో రోజుకు 141 మ్రదాసు శేరులపాలు సగటునఉత్పత్తి అయ్యేవి- ఈనాడు 401 మ్రదాసు శేరులపాలు తయారవుతున్నవి కేంద్ర ప్రభుత్వం 27500 రూపాయలు ఈ సంస్థకు సహాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీక్రింద 45 వేల రూపాయలు, వడ్డీతో కూడు కొన్న సబ్సిడీక్రింద 45 వేల రూపాయలుఇచ్చింది ఈ కేంద్రానికి కావలసిన సాంకేతిక సిబ్బంది ఖర్చులకుగాను ప్రభుత్వమే ఇచ్చింది. ఇక్కడకు తీసికొని రాబడిన పాలు వేడిచేయబడి వెంటనే చల్లార్చబడి పీపాలలో నింపబడతవి. (అప్పుడు ఈ పీపాలు కొనుగోలుదారులకు అందజేయబడతవి) ఈవిధానం వలన పాలలోని చెడు పదార్థాలు తొలగించబడటమేగాక ఈపాలు 72 గంటలవరకు చెడిపోవు."

అనంతరం మంత్రి శ్రీ వి- తిమ్మారెడ్డి ఉపన్యసిస్తూ 5 సంవత్సరాల తరువాతయినా ఈపాలసరఫరాకేంద్రం ద్వారా ప్రజలకు శాస్త్రీయ పద్ధతుల వాహారంచేసుకొని పాలను అందజేయగలగటం ముదావహమన్నారు.

సహకార సంస్థల విషయం ముచ్చటిస్తూ సహకారసంస్థలు తమకు ఇష్టమేననీ, కాని కొన్నిచోట్ల అవి కల్మషంతో గబ్బుకొడుతున్నపనీ, ఆ గబ్బును తొలగించాలనీ, దేశం లో సహకార సంఘాలు నాశనం కావాలనే వారు కొందరు ఉన్నారనీ, కనుక యెంతో జాగ్రత్తగా వ్యవహరించి ఆ సంఘాలను చక్కగా నిర్వర్తించుకోవలసిన అవసరం ఉన్నది- ప్రజలకు ఏసంస్థపట్ల అయినా అమమానం కలిగితే కష్టమనీ అన్నారు.

ఆదోని మున్సిపల్ ఛైర్మన్

వరుసగా ఐదోసారి

శ్రీ ఆర్ సుబ్బయ్య ఎన్నిక

ఆదోని, అక్టో 18

ఆదోని మునిసిపాలిటీ అధ్యక్షుడుగా శ్రీ రాయచోటి సుబ్బయ్య ఎన్నుకోబడినారు.

ఆదోని మునిసిపల్ కౌన్సిలర్లు 14 వ తేదీన మాసేశమై శ్రీ రాయచోటి సుబ్బయ్యను ఛైర్మెనుగా ఎన్నుకొన్నారు. శ్రీ సుబ్బయ్యకు ప్రత్యర్థిగా నిలబడిన అభ్యర్థికి 14 ఓట్లు శ్రీ సుబ్బయ్యకు 17 ఓట్లు వచ్చినవి.

స్థానిక రిటైర్‌మర్చెంట్స్ సంఘం వారు ఆదోని ఛైర్మన్ శ్రీ ఆర్. సుబ్బయ్యశెట్టి గౌరవార్థము 15 వ తేదీన సన్మానసభ జరిపారు సంఘాధ్యక్షులు శ్రీ చిత్రాల లక్ష్మయ్యశెట్టి మాట్లాడుతూ శ్రీ సుబ్బయ్యశెట్టి ఆదోని మున్సిపాల్టీ అధ్యక్ష స్థానానికి వరుసగా 5 సార్లు ఎన్నికైన విషయం పేర్కొని వారివట్ల ప్రజలకున్న ఆదరాభిమానాలకు ఇదే నిదర్శనమని చెప్పారు. కార్యదర్శి ఎజి లక్ష్మీనారాయణశెట్టి వందన వాచకాలర్పించారు. శ్రీ ఆర్. సుబ్బయ్య తమ సన్మానానికి కృతజ్ఞత తెల్పుతు పురోభివృద్ధికి కామెల్లరు యథారీతిగా తోడ్పడవలసినదని కోరారు.

90 గంటలు అఖండ సూత్రయజ్ఞము

గాంధీజయంతి సందర్భములో ఆదోని పట్టణమందు ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ కార్యకర్తలు 90 గంటలు అఖండ సూత్ర యజ్ఞమును జరిపించినారు. అక్టోబరు రెండవ తేదీన ప్రభాతభేరీ, పతాకవందనము, అఖండ స్థాపన, అఖండ సూత్రయజ్ఞ ప్రారంభము, సర్వోదయ పాత్ర స్థాపన మొదలగు కార్యక్రమములు జరిగాయి. ఆరు అంబరు చరఖాలపై 90 గంటలు అఖండ సూత్ర యజ్ఞము జరుపబడినది. దాదాపు 250 చిలపలు నూలు పడుకబడినది. పట్టణములోను, పరిసర గ్రామములలోను ఖద్దరు ఆమ్మకములు జరుపబడుచున్నవి. 6 వ తేదీ ఉదయం జిల్లా కాంగ్రెసు సెక్రెటరీ శ్రీ వెంకటేశ్వరరావుచే ముగింపు చేయబడినది.

దర్గా యూసఫైన్ ఉప ఎన్నిక

అనవసరమని వాదించిన నల్గురు సభ్యులు స్థాయీసంఘ సమావేశం నుండి వాకౌట్

హైదరాబాద్, అక్టో 18

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం నిన్న శ్రీ గోపాలరావు అధ్యక్షతన సమావేశమైనప్పుడు నల్గురు సభ్యులు 14 వ తేదీన యూసఫైన్ దర్గా నియోజక వర్గం ఉప ఎన్నిక ఎలా అనవసరమైనదీ అని ఛాలెంజి చేశారు. అక్కడి కౌన్సిలర్ మఖ్దూల్ అహ్మద్ జమై [కాం] రాజీనామా ఇచ్చిన మరునాడే ఉపసంహరించుకొన్నట్లు వారు తెలిపారు.

అభ్యంతరం తెచ్చిన వారు శ్రీయుతులు మగన్ చంద్ వేది, రెబ్బా అంజయ్య, శంకరయ్య, భానయ్య. వీరి అభిప్రాయం ఆమోదింపబడనందున వీరు వాకౌట్ జరిపారు.

ఉప ఎన్నికల ఖర్చుల పద్దును ఆమోదానికి స్థాయీకమిటీ ముందుకు తేగా యీ సమస్య ఉత్పన్నమైంది.

భారతదేశంలో నూనెపరిశ్రమ భవిష్యత్తు

భారతదేశంలో ఖనిజ సంపదలు బహుస్వల్పమని చాలకాలం వివిధ దేశాల భూగర్భ శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడేవారు. ఈ అభిప్రాయం భారతదేశాన్ని నిరుత్సాహపరచింది. కాబట్టి దానికి స్వంత నూనె, గ్యాస్ పరిశ్రమలేదంటే ఆశ్చర్యంలేదు. విదేశాలనుండి పిట్రోలు కొనుక్కోడానికి ఎంతోడబ్బు కర్చు పెట్టవలసి వస్తుంది.

భూగర్భ పరిశీలనవల్ల కలిగిన తొలి ఫలితాల మూలంగా సోవియట్, భారతీయ భూగర్భ శాస్త్రజ్ఞులు, నూనె, గ్యాస్ సంపదలుగల ప్రదేశాలను తెలుసుకోగలిగారు, సోవియటు ప్రపీణుల సిఫారసుమీద, వారి సాయంతో త్రవ్వబడిన వాలుగు బావులలోనూ రెండు బావుల్లో [అంటే జ్వాలాముఖ, కాంబే ప్రాంతాలలోనిబావులు] నూనె, గ్యాస్ లభ్యమైనాయి. ఇతర ప్రదేశాలలోకూడా నూనె, గ్యాస్ గనులున్న చిహ్నాలు కనిపించాయి. ఈ సంపదల సంశోధనలో అన్ని రకాల కృషిని తీవ్రం చేయడం అవసరం. సమీప భవిష్యత్తులోనే భారతదేశంలో, కాంబే నుండి పంజాబ్ వరకూ, హిమాలయ పర్వత శ్రేణి వెంబడి అస్సామ్‌వరకూ, పశ్చిమ బెంగాల్ నుండి తూర్పు తీరం వెంబడి మద్రాసురాష్ట్ర దక్షిణ ప్రాంతాలవరకూ నూనెగనులు వ్యాపించి వుంటాయని ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు.

అపారమైన ఖనిజ సంపద

ఈ అభిప్రాయానికి రావడానికి, విశాల భారతదేశపు భూగర్భ పుస్వరూపమూ, అరబ్ దేశాల మధ్య ఆసియా ప్రాంతాల భూగర్భ పరిణామ చరిత్ర-ఇవె కారణం. ఈ దేశాలన్నిటిలో వ్యాపించివున్న భూగర్భ పుసెడిమెంటరీ రాతిపొరలు భారతదేశములోకూడా వ్యాపించి వున్నాయి. ఇరాన్, కువాయిత్‌లవంటి దేశాలలో గొప్ప నూనె సంపదలున్నాయని అందరికీ తెలుసును. కాబట్టి భారతదేశములో లక్షలకొద్దీచదరపు కిలోమీటర్ల ప్రదేశంలో వ్యాపించి వున్న సెడిమెంటరీ రాతిపొరలలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి తగినంత అధికంగా యీ నూనె సంపదలుండడం సహజమే అయితే ఇవి ఎక్కడున్నాయోకనుగొని వాటిని ఉపయోగించుకోవడమే సమస్య.

ఈ రోజుల్లోనూనె, గ్యాస్ సంపదలను కనుగొనడం అత్యంత ముఖ్యం. భారతప్రజల్లకు ఆర్థిక ప్రగతిని సాధించడానికీ, దానిని ఆర్థికంగాస్వతంత్రంగా నిలబడగలిగేటట్టు చేయడానికీ యిది చాల అవసరం. ఇక ఇతర ఖనిజాలు ఇనుము, మేంగనీసు, మైకా మొదలగు ఖనిజ సంపదల విషయంలో ప్రపంచంలోని ముఖ్యమైన దేశాలలో భారతదేశంకూడా ఒకటి.దీనినిగూర్చి యిప్పుడెవరికీ సందేహంలేదు.

దేశంలో నూనె పరిశ్రమాభివృద్ధికి భారతప్రభుత్వం ఒక దీర్ఘకాలిక ప్రణాళికను తయారు చేస్తుంది- ప్రస్తుతం భారతదేశం, నూనెగ్యాస్ సంపదలను అన్వేషించడం, సర్వేచేయడం, నూనె, గ్యాస్‌లను వెలికి తీయడం. వీటిని నిలవచేయడం, శుద్ధి చేయడం- వీటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమై వుంది. రాబోవు కొద్దిసంవత్సరాలలో భారతదేశం కొత్తగా నూనెను వెలికితీసే సంస్థలనూ, నూనె శుద్ధికర్మాగారాలనూ నెలకొల్పగలదు- గడచిన మే నెలలో నేను భారతదేశంలో పర్యటించినప్పుడు హోషియార్‌పూర్, బరోడా, కాంబేలలోని నూనెగనులకు వెళ్ళి చూశాను. అక్కడ జరుగుతున్న పనిని స్వయంగా చూసి, సోవియటు, భారత నిపుణులతో సంభాషించినతరువాత భారతదేశంలో జాతీయ నూనె పరిశ్రమ అవసరించగల అవకాశ మున్నదనే అభిప్రాయం మరింత బలపడింది. ఈలక్ష్యాన్ని సాధించడానికి అనేక యిబ్బందులను ఎదుర్కోవలసి వుంటుంది మరి- నూనెగనుల పరిశోధనకూ, వాటిని వెలికి తీయడానికి పెద్దకేపిటల్ పెట్టుబడులు, తగిన యంత్ర సామగ్రి, నిపుణులూ అవసరం. భారతదేశం యీ చిక్కులన్నిటినీ దాటి, రాబోవు అయిదారేళ్ళలో, తన అవసరాలకు సరిపడేంత వుత్పత్తిచేసే స్వంత నూనె, గ్యాస్ పరిశ్రమను సృష్టించుకుంటుందన్న విషయంలో సందేహంలేదు.

శిక్షణ యంత్ర సామగ్రి

భారత ప్రధాని శ్రీజవహర్‌లాల్ నెహ్రూతోనూ, మంత్రులు శ్రీ కె.డి. మాలవీయ, శ్రీ స్వర్ణసింగ్‌లతోనూ జరిపిన సమావేశాలలో, మున్ముందు సోవియటు భారతీయ భూగర్భశాస్త్రజ్ఞుల మధ్య సంబంధాలను పెంపొందించడం గురించి చర్చ జరిగింది.

నిపుణులను తర్ఫీదు చేయడంలోనూ, సోవియటు భూగర్భ శాస్త్రజ్ఞుల అనుభవాన్ని ప్రయోజనకరంగా చేసుకుని నూనె సంశోధనా కృషిని సాగించడంలోనూ, విడియంత్రభాగాలనూ యంత్రాలను, తదితర సామగ్రినీ దేశంలో వుత్పత్తి చేయడంలోనూ భారతీయ మిత్రులకు సహాయం చేయనున్నాము- భారతదేశం కోసం సోవియటు కర్మాగారాలలో తయారు చేయబడే డ్రిల్లింగ్, జియోఫిజికల్ తదితర యంత్ర సామగ్రిని ఎక్కువగా సంపుతాము- భారతదేశం స్వంతంగా యీ సామగ్రినీ, యంత్రాలనూ నిర్మించుకునేందుకు వీలుకలిగించటానికై అవసరమైన సాంకేతిక వివరాలను మేము బహుళా భారతదేశానికి వ్వగలము- ప్రస్తుతం విదేశాలనుండి దిగుమతి అవుతున్న వివిధ రకాల యంత్ర సామగ్రిని భారతదేశంలోనే వుత్పత్తి కావడం అత్యంత ముఖ్యమని మా ఉద్దేశం-

కంప్యూటర్ యంత్ర పోపే.

రోడ్డు రవాణాలు, రైల్వేల సంఘర్షణ

నివారింపబడాలని జాతీయరైల్వే మజ్దూర్ యూనియన్ అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 18

అఖిలభారత రైల్వేపనివారి ఫెడరేషన్‌కు అనుబంధించబడిన జాతీయ రైల్వే మజ్దూర్ యూనియన్(సెంట్రల్ రైల్వే) నిన్నటి సమావేశంలో రోడ్డురవాణా అభివృద్ధి వలన రైల్వేలకు అంతనష్టంకలగని విధంగా భారతప్రభుత్వం ట్రాన్సుపోర్టును జాతీయంచేసే విధానాన్ని నిర్దేశించాలనితీరింది.

రోడ్డుట్రాన్సుపోర్టు పోటీ వలన రైల్వేల ఆర్థికస్థాయి తగ్గిపోతున్నదని ఆతీర్మానంలో పేర్కొనబడింది- ఈ అనారోగ్యకరమైన పోటీనుండ తప్పుకోడానికై అవినీతి, బంధుప్రీతులను నిర్మూలించడానికి పోరాడి తమకర్తవ్యాల్ని సక్రమంగా నిర్వహించి తమకనుకూలముగా ప్రజాభిప్రాయాల్ని మళ్ళించుకోడానికి రైల్వే ఉద్యోగులు కృషిచేయాలని ఆ తీర్మానం విజ్ఞప్తి చేస్తున్నది.

జాతీయ ప్రాజెక్టుల్ని సమర్థవంతముగా నిర్మించ వలసిన అవసరాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వం పే కమీషన్ సిఫార్సులపై సత్వర నిర్ణయాన్ని గైకొనాలని మరో తీర్మానం లో పేర్కొన బడింది-

ట్రాన్సుపోర్టు పనివారి సమావేశాన్ని కూడ జరిపి సమష్టి ప్రయోజనాలకై ఐక్య కృషి జరిపే ప్రశ్నను చేపట్టడానికై అఖిలభారత రైల్వే వారి ఫెడరేషన్ పూనుకోవాలని కోరబడింది-

ప్రస్తుత రైల్వేకాండక్టు నియమాలు ప్రజాస్వామ్య సమాజానికి అనుగుణంగా లేవనీ, వాటిని రద్దుచేసి కొత్తని యమాల్ని రూపొందించాలనీ యూనియన్ పేర్కొన్నది-

యూనియన్ అధ్యక్షుడు శ్రీ పీటర్ ఆల్వారిస్ ప్రసంగిస్తూ దేశాభ్యుదయం, పురోగమనానికి రైల్వేలు, రోడ్డు ట్రాన్స్‌పోర్టులమధ్య సహకార పోటీ ఉండాలన్నారు రైల్వేలలో 11 లక్షల మంది ఉద్యోగులు. రోడ్డు రవాణా పరిశ్రమలో 9 లక్షల మంది జీతకుకుతున్నారన్నారు- అందువలన యీ రెంటి మధ్య పోటీమంచిది కాదు-

రైల్వే, ట్రాన్సుపోర్టు మంత్రుల్ గాల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు సమావేశమై యిచ్చి రెండూ ఒక దానికొకటి చేదోడు వాదోడుగా పనిచేసే మార్గాన్ని కనిపెట్టాలన్నారు-

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి- ఆర్- సింగ్, శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఎం-ఎల్-ఏ), శ్రీ రాఘవేంద్రరావు కూడ ప్రసంగించారు-

దేశంలో కమ్యూనిజం నిర్మూలనకు కృషి

మన్నాత్ పద్మనాభన్ నిర్ణయం

తిరువేండం, అక్టోబర్ 17

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ బర్తరఫ్‌కు దారితీసిన ఉద్యమాన్ని నిర్వహించిన విమోచన సమరసమితి నాయకుడు మన్నాత్ పద్మనాభన్ స్విట్జర్లండ్‌లో జరిగిన ఎం. ఆర్. వీ. సమావేశంలో పాల్గొని యిక్కడికి తిరిగివచ్చి విలేఖరులతో ముచ్చటిస్తూ దేశంలో కమ్యూనిజం నిర్మూలనకే తన శేషజీవితాన్ని వినియోగిస్తానన్నారు. అవసరమైతే కమ్యూనిస్టేతర పక్షాలప్రతినిధుల్ని సమావేశపర్చగలనన్నారు.

.....

కావేరిలో బోటుమునిగి 8 మంది స్త్రీల దుర్మరణం

కోయంబత్తూర్, అక్టోబర్ 18

కావేరినదిలో [యిక్కడికి 65 మైళ్ళ దూరానగల యీరోడ్ సమీపాన] గత గురువారంనాడు 8 మంది స్త్రీలు మునిగి చనిపోయారు. 8మంది వ్యవసాయ కూలీలను దాటవేస్తున్న బోటు మునిగిన ప్రమాదంలో యీ దుర్ఘటన జరిగింది-

జనవరి అంతానికి బహుశా కేరళ అవాంతర ఎన్నికలు

గవర్నర్ శ్రీబూర్గులరామకృష్ణరావు అభిప్రాయం

మధురై, అక్టోబర్ 18

కేరళలో జరుగవలసి ఉన్న అవాంతర ఎన్నికలు బహుశా జనవరి మాసాంతానికో లేదా ఫిబ్రవరి మొదటిభాగంలోనోజర్గుతాయని తాను భావిస్తున్నట్లు యీ వేళ తిరుపతినుండి తిరిగి వచ్చిన కేరళ గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు మధురై విమానాశ్రయంలో అన్నారు.

డా॥ రామకృష్ణరావు మద్రాసునుండి ఈవేళ త్రివేంద్రం చేరుకున్నారు.

కేరళలో అప్పుడప్పుడెక్కడో,కటి రెండు సంఘర్షణలుతప్ప ప్రధానమైన ఘర్షణలేమీ జరుగలేదని కూడా డా॥ రామకృష్ణరావు కేరళ శాంతి భద్రతల పరిస్థితిని గురించి ప్రస్తావించినప్పుడు అన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి బాగుపడేవరకూ కూడా ఎన్నికలు వాయిదా వేయాలని కమ్యూనిస్టుపార్టీ చేసిన అభ్యర్థనను ప్రస్తావించి ఆయన కేరళ ఎన్నికలు వాయిదా వేయాల్సినంతగా శాంతిభద్రతలు చెడిపోనే లేదన్నారు.

కేరళ విద్యా చట్టాన్ని పునః పరిశీలన జరిపిస్తారా అన్న ప్రశ్నకు శాయనాలాంటిదేమీ జరుగదన్నారు. అభిప్రాయ భేదాలు లేకుండా తేలికగా ఆ చట్టాన్ని అమలుపరచడానికై ప్రతిపక్షాలమధ్య సహకారాన్ని కుదర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు శ్రీ రామకృష్ణరావు అన్నారు. అవసరమయితే ఏవైనా కొద్దిపాటి పవరణలు తప్ప పెద్ద మార్పులేమీ చట్టంలో తలపెట్టబడవన్నారు.

....

ఇంగ్లీషు షార్ట్‌హాండ్ టైపురైటింగ్ పరీక్షలు

హైదరాబాద్, అక్టో 18

స్థానిక పత్రికలలో ఇదివరకే ప్రకటింపబడిన విధంగా రాబోవు ఇంగ్లీషు షార్ట్‌హాండ్, టైపురైటింగు ప్రభుత్వ పరీక్షలను సాంకేతిక విద్యాశాఖ హైదరాబాదునగర కేంద్రంలో మాత్రమే డిసెంబరు నెల చివరివారంలో నిర్వహిస్తుంది. షార్ట్‌హాండ్ పరీక్ష నిమిషానికి 80, 100, 120, 150పదముల వేగంలో పిట్మన్ పద్ధతి ననుసరించి జరుపబడుతుంది. టైపురైటింగు పరీక్ష నిమిషానికి 30, 40, 50 పదముల వేగంలో జరుపబడుతుంది. ఈపరీక్షలు తెలంగాణా ప్రాంతంకొరకుమాత్రమే జరుపబడతాయి. పరీక్ష జరుగుస్థలము, పరీక్షల తేదీలు, వేళలు తరువాతప్రకటింపబడతాయి తెలంగాణా పాఠ్య ప్రణాళికననుసరించి ఇంగ్లీషు షార్ట్‌హాండ్, టైపురైటింగ్‌లో 1-7-1960 తేదీ తరువాతనుంచి మళ్లీ పరీక్షలు జరుపబడవు.

పరీక్ష తప్పిన అభ్యర్థులంతా, ప్రస్తుతం పరిగణింపబడిన సంస్థలలో తెలంగాణా పాఠ్య ప్రణాళిక ననుసరించి శిక్షణ పొందుతున్నవారికి మాత్రమే పై పరీక్షలకు కూర్చునుటకు అనుమతి ఇవ్వబడుతుంది. పరిగణింపబడిన సంస్థ ద్వారా ఒకవర్షాయం పరీక్షకుహాజరై ఏదైనా షార్టుహాండు, టైపురైటింగ్ లోయర్ స్పీడు పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మళ్లీ హాజరు నిర్బంధము లేకుండానే హాయ్యర్ స్పీడ్ పరీక్షకు కూర్చునవచ్చును.

పరీక్షకు ఒక వర్షాయం తమఆఫీసు ద్వారా హాజరైనట్టి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు ఈ పరీక్షలకు తమ అధికారిద్వారా దరఖాస్తులు పెట్టవచ్చును. పరిగణింపబడని సంస్థలలో శిక్షణ పొందినవారికి, ఏదైనా ఇతర రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి లేక ఉత్తీర్ణులు కానివారికి సాంకేతిక విద్యాశాఖచే నిర్వహింపబడు పరీక్షకు కూర్చొనుటకు అవకాశముండదు.

నిర్ణీత దరఖాస్తు ఫారములను సక్రమంగా పూరించి ధ్రువపరచబడినట్టి ప్యాస్ పోర్టు సైజు ఛాయాచిత్రాన్ని, ఫీజు చెల్లించి తీసుకున్న ప్రవేశ చలాను అసలు ప్రతిని జతపరచి హైదరాబాదు- దక్కన్, హైదర్‌గూడాలోని "ఫియాత్‌మంజిల్" లో గలసాంకేతిక విద్యాశాఖ, డైరెక్టరు కార్యాలయంలో సవంబరు 12 వ తేదీ వాటికి అందునట్లు పంపవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారములను పైన పేర్కొన్న కార్యాలయం నుంచి ఫారం 1 కి 25 వ యోపై పని నిమిత్తయంగా వెళ్ళి చెల్లించిగానీ లేదా మనియార్డరు ద్వారా పంపిగానీ పొందవచ్చును.

టెండరు నోటీసు నెం. 6/59-60

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్

1. ఈ దిగువ ఉదాహరించిన పనులకు గాను సీలు వేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికే (హిల్ కాలనీ- విజయపురి నార్తు) వారి ఆఫీసు నందు ది 10-11-59 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	సెక్యూరిటీ డిపాజిట్టు	కాల పరిమితి
1.	నాగార్జునసాగర్ కుడి కాల్వ 18408' to 19393' మధ్యనున్న రాంపును రిగ్రేడింగ్ చేయుట.	రు. 3500	రు. 3500	2 నెలలు
2.	నాగార్జునసాగర్ కుడి కాల్వను 21598' నుండి 22098' వరకు త్రవ్వుట.	రు. 12500	రు. 12500	12 ,,
3	నాగార్జునసాగర్ కుడికాల్వను మైల్ 4¾/4 నుండి 44/0 వరకు త్రవ్వుట.	రు. 4500	రు 4500	12 ,,

2. ఒక్కొక్క పనికి టెండరుఫారముల ఖరీదు సేల్స్‌టాక్సుతోసహా రు 8-16 (ఎనిమిది రూపాయల పదునారు నయాపైసలు)
3. టెండరుఫారములకు దరఖాస్తు ది 26-10-59 లో పుగా పంపవలెను.
4. టెండరు ఫారములు ది 29-10-59 తరువాత యివ్వబడును.
5. కంట్రాక్టు ఫారము - లంప్‌సమ్.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్స్ అఫీసరు నెం. 3 విజయపురి నార్తు వారి పేర చెల్లించి సదరు ప్రాప్త

చంద్రమండల విజయాన్ని సాధించిన రెండవ ల్యూనిక్

(ఐ. కోర్నిలోవ్)

రెండవ రోదసీ రాకెట్ విజయవంతంగా ప్రయోగించబడడం, విజ్ఞానశాస్త్ర రంగంలో ఒక మహోజ్వల ఘట్టమై, సోవియట్ విజ్ఞానశాస్త్ర ప్రగతినంతటినీ గుచ్చెత్తుతూ, మానవ సహితకత, వివేచనలకే ఒక కొండగుర్తు, ఒక ఉదాత్త చిహ్నమవుతున్నది. దీనితో ఒక చిరవాంఛిత స్వప్నం, ఒక అద్భుత ఊహ ఫలప్రదమైంది. అంతేకాదు మానవ చరిత్రలో ఒక అపూర్వాశకం – గ్రహగోళాలనుచేరి, వాటిని జయించవచ్చుననే ఒక నవయుగం ఆవిష్కృతమైంది. కాబట్టే రాకెట్ చంద్రమండలాన్ని చేరిన దన్నవార్త సోవియట్ ప్రజలనేగాక, సకల మానవకోటినీ సంభ్రమాశ్చర్యాలలో తలమునుక లాడించినది.

రాకెట్ వివరాలు

సెప్టెంబర్ 14 న మాస్కో కాలమానాన్నిబట్టి సరిగా ప్రాతఃకాలం-0 గంటల 2 ముపాల 24 సెకండ్లకు చంద్రోపరితలాన్ని తాకిన రోదసీ రాకెట్ రెండవ, ల్యూనిక్ అంచెలంచలుగా ప్రయోగించబడ్డది. ఇది అంతిమ దశలో (ఇంధనం లేకుండా) 1,511 కిలోగ్రాముల బరువుకలిగిన 'గైడెడ్ రాకెట్'గా ప్రయోగితమైంది. దీనికి గోళాకృతిలోవున్న ఒక కోశం అమర్చబడి, అందులో విజ్ఞానశాస్త్ర పరికరాలు, రేడియో యింజనీరింగ్ ఉపకరణములు పెట్టబడ్డాయి. గోళాకృతి గలిగిన యీ కోశం బైటిగాలి లోపలికీ, లోపలిగాలి బైటికి ప్రసరించకుండా బంధించబడ్డది. కోశం లోపల శీతోష్ణ పరిస్థితులు స్వయంచోదకి కృతోపకరణములద్వారా పరిరక్షితం గావించబడ్డాయి. రాకెట్ తన కక్ష్యలోకి ప్రవేశించడంతోటే గోళాకృతిలోవున్న ఆకోశం, అంతిమ దశలో ప్రయోగించబడిన రాకెట్ నుండి వేరు చెయ్యబడ్డది. కోశంలో పెట్టబడిన విజ్ఞానశాస్త్ర పరికరములూ, కొలతల కనిపెట్టే ఉపకరణములూ, కోశపు బరువూ మొత్తం 390.2 కిలోగ్రాములున్నది.

ఈ రాకెట్ విజయాన్ని ప్రపంచ విజ్ఞాన శాస్త్రజ్ఞులందరూ ఒక అద్భుత కృత్యంగా పరిగణిస్తూ వేనోళ్ళ ప్రస్తుతిస్తున్నారు. ముఖ్యంగా యీ నందర్భంగా శాస్త్రజగత్తును చకితం చేసినది సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞుల తిరుగులేని లెక్కలు. లెక్కప్రకారం, అనుకున్నట్టు ముందుగా నిర్దేశించబడిన పథంలోనే రాకెట్ ప్రయాణించింది. నిర్దేశిత పథానికి, రాకెట్ యాత్రించిన పథానికి మధ్యన వచ్చిన తేడా అతి స్వల్పంగా వుండడమేగాక ఉపేక్షించదగినదనిపిస్తున్నది. కొన్ని వందల వేల కిలోమీటర్లగ ఎత్తునకెగిరి రాకెట్ చంద్రమండలాన్ని నిర్దేశిత కాలానికన్న 2 నిముపాల 36 సెకండ్లు ముందుగా చేరుకొనగలిగినదన్న విషయం మనమెరిగినదే. నిర్దేశిత కాలంలోవచ్చిన యీ కొద్ది మార్పుకూడా ఏమంత పరిగణించదగినదికాదు. కాగా రాకెట్ నిశ్చలసాగరం, అవిరుల సాగరం మధ్యన ఒకచోట చంద్రమండలాన్ని తాకి తిరుతుందని, ముందుగా ప్రయోక్తలుద్దేశించిన చోటనే దిగడం, యీ అంచనాల విశిష్టతను విశదం చేస్తున్నది.

రాకెట్ నిర్దేశిత పథాన్నే ఖచ్చితముగా అనుసరించడం, నిర్దిష్ట ధ్యేయాన్ని శీఘ్రగతిలగడాన్నిబట్టి సోవియట్ శాస్త్రజ్ఞులు "చోదకికరణంలో" సంపూర్ణతను సాధించారన్నది సిద్ధిపొందాతన్నది సుస్పష్టమవుతున్నది. ఈ సోవియట్ రోదసీ రాకెట్ సాధారణ రాకెట్‌కాదు, గైడెడ్ మిసెయిల్ అన్న విషయంగమనార్హమవుతున్నది. స్వయం చోదకికృతమైనదేగాక, శీఘ్రగాహకత గలిగిన సున్నిత పరికరముల అమరికలున్న మహర్యోధిఖది. భూతలంమీదనుండి నిర్దిష్ట పథానుసారంగా ఆరాకెట్‌ను యింత ఖచ్చితంగా ప్రయోగించ నుసాధ్యమైనపుడు మానవ చోదిత రాకెట్ ఇంతకంటే మరింతఖచ్చితమైన మార్గంలో లక్ష్యానుగుణంగా నడుపబడడము దుర్లభవిషయమేమీకాదు.

చంద్రమండలాన్ని చేరుకొనేటట్టు రాకెట్ ప్రయోగించబడాలంటే, దాని వేదాధిక్యత ప్రతి సెకండుకూ ఒక మీటర్ చొప్పున నియత రీతిన పెరుగుతుండాలి. సరిగా కొద్ది సెకండ్లకు మించకుండా అనుకున్న క్షణంలోనే దాని ప్రయాణం ప్రారంభం కావాలి; యీ జటిల సమన్వయల ప్రాముఖ్యాన్ని దృష్టిలోపెట్టుకొని ఆలోచించినట్టయితే యీ ప్రయోగం ఎంత నిర్దిష్టక్రమాన జరుపబడ్డదో దాని గురుత్వాన్ని, ఘనతమా అర్థం చేసుకొనగలుగుతాము.

కృత్రిమ ధూమ కేతువు

సెప్టెంబర్ 12 నాటి సాయంత్రం రాకెట్, ఒకకృత్రిమ ధూమకేతువును ఒక స్వర్ణకమేఘాన్ని (సోడియం క్లౌడ్) విరజిమ్మినదన్న విషయాన్ని ఈసందర్భంగా చెప్పుకోవాలి. అనేకచోట్ల కనిపించిన యీ కృత్రిమ ధూమకేతువుకు నక్షత్రవేధశాలలలో ఛాయాచిత్రాలుకూడా తియ్యబడ్డాయి. నిర్దేశిత సమయానికి, నిరీక్షిత స్థానంలో (గరుడ తారకా రాశివద్ద) యీ ధూమకేతువు ఖచ్చితంగా ప్రసరింపజెయ్యబడింది. సోవియట్ శాస్త్రజ్ఞుల అంచనాలు ఖచ్చితమైనవని, వాటి ఋజుత్వం దీనివల్ల మరోమాటు ఎలుగెత్తి చాటినట్టయింది.

సోడియం ఆవిరి, పచ్చని దట్టమైన తీక్షణమైన విచ్ఛిన్న కిరణాంతర్గత రేఖలద్వారా వెలుగును ప్రసరింపజేస్తుంది. కృత్రిమ ధూమకేతువు వినర్జించిన పచ్చటి సౌర విచ్ఛిన్న కిరణాలు, ఒక శక్తివంతమైన వెలుగును సృష్టిస్తాయి. సోడియం మేఘం నుండి విరజిమ్మబడిన కిరణ ప్రసరణ స్రావం, సూర్యకాంతిలోప్రతిఫలిస్తున్న రాకెట్ వెలుగును వేలకొలది రెట్లు అధిగమించింది. ఈ విధంగా సోవియట్ దేశంలో అభివృద్ధి చెయ్యబడిన యీ కృత్రిమ ధూమకేతు సృష్టి, రోదసీ రాకెట్‌యొక్క ప్రకాశాన్ని అధికతరం చెయ్యను దోహదమైంది. దానివల్ల రాకెట్‌ను చిన్నచిన్న దుర్బినులద్వారానేగాక, ఏ పరికరాలులేకుండా మామూలు కంటితో చూడవీలయింది. కాని యీ ప్రకాశాధిక్యత ఎక్కువకాలం వుండదు. సోడియం మేఘం ఆవిరులు, అన్నిదిక్కులకూ, సెకండుకు కిలోమీటరు కన్న ఎక్కువ వేగంతో విరజిమ్మబడతాయి కాబట్టి, అది త్వరలో అదృశ్యమవుతుంది. కొన్ని నిముషాలలోపు ననే ఆ కృత్రిమ మేఘపు ఛాయాచిత్రాన్ని తీసుకొనవలని వుంటుంది.

చంద్రమండ లోపరితలం కలుషితం కాకుండా ముందుజాగ్రత్తలు

ముఖ్యంగా భూమిమీది సూక్ష్మజీవులేవీ రాకెట్‌ద్వారా చంద్రమండలానికి కొనిపోబడకుండా ముందుగానే రాకెట్, సూక్ష్మక్రిమి నాశక చికిత్సా ప్రక్రియలకుగురిచెయ్యబడ్డది. ప్రాణవాయువుతో జీవించే సూక్ష్మజీవులు ఒకవేళ భూమిమీదనుండిచంద్రోపరితలానికి కొనిపోబడినప్పటికీ వాయువు, వాతావరణానుకూల్యతలేని ఆ ప్రాంతంలో చంద్రమండల శీతోష్ణ పరిస్థితుల వైపరీత్యాలనుతట్టుకొని,ఆసూక్ష్మజీవులు బ్రతకగలగడం అసంభవం కానీ మన భూతలంమీద ప్రాణవాయువు లేకున్నప్పటికీ బ్రతకగలిగిన సూక్ష్మజీవులు అనేకం ఉన్నాయి. అవి చంద్రమండలం మీదికి కొనిపోబడినట్టయితే. అవిఅక్కడ పెంపొందవచ్చు. అంతేకాదు రేడియో కిరణ ప్రసరణ ప్రభావంపడి, అనేక రూపాంతరాలను పొందవచ్చు. ఆ తరువాత చంద్రమండలంమీది జీవరాసులను గురించి శాస్త్రజ్ఞులు పరిశోధనల జరిపినప్పుడు, సహజంగా అవి చంద్రమండల జీవరాశి విషయంగా ఒక అవాస్తవిక నిర్ణయానికి దారి తియ్యవచ్చు. అందువల్ల భూతల సూక్ష్మజీవులద్వారా చంద్రమండలం కలుషితం గాకుండా వుండడానికిగాను యీ ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరమైంది. చంద్రోపరితల నిర్మాణం సూక్ష్మ రంధ్రములతో నిండివున్నందున దాని అంతములలో, అగ్ని పర్వత సంబంధంగా ఉద్భవించిన బొగ్గు పులును వాయువు తసాయనికమైన మార్పులు చెందడం వల్ల ఏర్పడిన నీరు, ప్రాణవాయువు వుండవచ్చునని భావించవీలున్నది. అందుచేతనే అక్కడ అతిపురాతన కాలపు జీవరాశి వుండి వుంటుందని ఊహించడానికికూడా ఆస్కారం లేకపోలేదు.

భూ అయస్కాంత మండల సంశోధ

రెండవ రోదసీ రాకెట్లో మూడు రేడియో ట్రాన్స్‌మిటర్లతోపాటు భూమి అయస్కాంత మండలాన్ని, భూగోళ పరివృతమైవున్న కిరణ ప్రసరణ ప్రదేశాలనూ, విశ్వకిరణ ప్రసారతీవ్రతనూ, ఉల్కాలేశాలు మొదలైన వాటిని కనిపెట్టే వైజ్ఞానిక పరికరాలు అమర్చబడ్డాయి.

రాకెట్ గమించిన మార్గాన గ్రహించబడిన అయస్కాంత మండల విశేషాలు, వాటికి సంబంధించిన కొలతలూ విజ్ఞానశాస్త్ర దృష్ట్యా అత్యంత ప్రాధాన్యాన్ని కలిగివున్నవి. భూమియొక్క అయస్కాంత క్షేత్రంలో దిక్సూచియొక్క ముళ్ళ నడకలో వచ్చే మార్పాతిక్రమాణానికి (డీవియేషన్‌కు) హేతువు ఏమిటన్నది అంతన్వల్ప విషయమే. విజ్ఞాన శాస్త్రానికి ఇప్పటికీ ఒక ఐటిల సమన్వయగా వున్నది. శాస్త్రజ్ఞులకు యింతవరకూ భూమియొక్క అయస్కాంత స్వభావం అర్థం కాలేదు. దీనిని గురించి విభిన్న సిద్ధాంతాలున్నాయి.

శాస్త్రజ్ఞులలో అత్యధిక సంఖ్యాకులు, భూమియొక్క అయస్కాంతాకర్షణ భూమియొక్క కేంద్రకంతో సంబంధాన్ని కలిగివున్నదన్న అభిప్రాయాన్ని బలపరుస్తున్నారు. ఈ కేంద్రకం ద్రవరూపంలో వున్నట్టుగా భావించబడుతున్నది. భూమికున్నట్టుగా చంద్రమండలానికి కేంద్రీకరం లేదన్నది సరియైన అభిప్రాయమైనట్టయితే, చంద్రమండలానికి అయస్కాంత మండలంవుండదు. ఈచంద్రమండల సోవియట్ రాకెట్ ప్రయోగంద్వారా అభించగల సమాచారాన్నిబట్టి శాస్త్రజ్ఞులు యీ సిద్ధాంతాలను సరిచూడదలచుకొన్నారు. లభ్యమైన సమాచారం నిగ్గుతీయబడి, విశ్లేషణ చేయబడినంతవరకు, యీ ప్రాథమిక పరిశీలనలవల్ల. అయస్కాంతాకర్షణామానం (మాగ్నెటోమిటర్) నమోదు చేసిన దానిప్రకారం, ఎటువంటి అయస్కాంత మండలమూ కనిపెట్టబడలేదు. చంద్రమండల సమీపాన, కిరణ ప్రసరణల తీక్షణతను కొలవడంద్వారా, విద్యుదీకృత లేశాల (ఛార్జ్‌డ్ పార్టికిల్స్) మండలంలోకిరణ ప్రసరణ ఏదీ కనిపెట్టబడలేదు. అయస్కాంతాకర్షణామాన ఫలితాలకు యిది అనుగుణంగా వున్నది. భూమి చుట్టూవున్న కిరణ ప్రసరణామండలాలు - భూమిచుట్టూ త్వరగతిన పరిభ్రమిస్తుండే విద్యుద్ధరిత లేశాల ప్రదేశాలు – ఇంతకు పూర్వం సోవియట్, అమెరికన్ శాస్త్రజ్ఞులచేత కనిపెట్టబడినవి. భూ అయస్కాంత క్షేత్రం లేనట్టయితే వుండడానికి అవకాశంలేదు. ఈ అయస్కాంత క్షేత్రమే అసలు ఆ విద్యుద్ధరిత లేశాలను బోనువలె పట్టి వుంచుతున్నది. చంద్రునికి అయస్కాంత క్షేత్రమేలేదని విన్నున్నందున, దానిచుట్టూ కిరణ ప్రసరణా మండలాలు ఉండడానికి ఎంతమాత్రం అవకాశంలేదు.

చంద్రమండల అయొనోస్ఫియర్

రాకెట్‌యొక్క కోశంలో నేలకొల్పబడిన ధన విద్యుదీకృత లేశాలకు (పాసిటివ్ ఛార్జుడ్ పార్టికిల్స్)కు సంబంధించిన నాలుగు బోనులలో బంధించబడిన అయొనైజ్డువాయు (గ్యాస్) లేశాలచే ఉద్భవింపచేయబడిన ప్రవాహాలు నమోదుచేసిన సమాచారాన్నిబట్టి సోవియట్ శాస్త్రజ్ఞులు విలువైన విషయాలను కనిపెట్టగలిగారు. రాకెట్ గతినిబట్టి ప్రవాహాల బలం భేదించింది. ప్రాథమిక అంచనాలనుబట్టి భూమండలానికీ, చంద్రమండలానికి మధ్యన అయొనైజ్డు లేశాల కేంద్రీకరణ ఒక ఘనసెంటిమీటర్‌కు 100కన్న తక్కువగాగల ప్రాంతాలున్నవని తేలింది. చంద్రమండలం నుండి తమాతమి 10,000 కిలోమీటర్ల దూరంలో యీ ప్రవాహాలు అధికమవుతున్నాయి.

చంద్రమండలం చుట్టూ ఒక అయొనైజ్డు వాయు పటలమన్నా వుండి తీరాలి. లేదా ఒక విధమైన చంద్రమండల అయొనోస్ఫియర్. లేదా కొన్ని స్కోరుల వోల్టుల అత్యధిక శక్తిగల కేంద్రీకృత అనుకవలయం చంద్రునిచుట్టూ వుండి వుండవచ్చునని పైఅంశాలనుబట్టి ఊహించవీలవుతున్నది.

అంతర్గ్రహ వాయువుల ఉల్కాలేశాల సంబంధంగా రోదసినుండి సంగ్రహించబడిన కొత్తకొత్త వివరాలు, యింకా నిగ్గు తేల్చబడలేదు, అవి యింకా విశ్లేషణ చెయ్యబడుతున్నాయి. ఈ పరిశోధనా ఫలితాలవల్ల నూత్య చంద్రలోకాల పుట్టుపూర్వోత్తరాలను తెలుసుకొన వీలవుతుందని శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు.

ఈ బహుదశల రోదసీ రాకెట్టూ, దాని శక్తివంతమైన యంత్రాలు, ప్రయోక్తల నిర్దేశానుసారం అది ప్రయాణించిన తీరూ, దాని యాత్రా నియంత్రణ, సోవియట్ విజ్ఞాన, ఇంజనీరింగ్ శాస్త్రాలకేవిజయ దీపకలవుతున్నాయి. ప్రపంచ విజ్ఞానశాస్త్రానికి, రోదసీపై మానవాధిక్యతను విజయవంతంగా నెలకొల్పడానికి యిదొక మహోపకృతి అవుతున్నది.

చంద్రమండల రజత కవాటాలు మానవాగమనానికి తెరువబడనున్న రోజు ఇక మనకెంతో దూరంలోలేదని చెబుతున్నది. ఈ రెండవ రోదసీ రాకెట్ ల్యూనిక్.

చిరస్మరణీయుడు ప్రేమ్‌చంద్

ప్రేమ్‌చంద్ చిరపరిచితులు. ఆయన కృతులు అనేక భాషలలోకి అనువదించబడి, బృహత్ సంపుటాలుగా ప్రకటించబడ్డాయి. అసంఖ్యాకంగా ప్రజలు వాటిని చదివి, ఆనందిస్తున్నారు. "గోదాన్" రష్యన్‌లోకి అనువదించబడి పందొమ్మిది వందల యాభై ఆరులో ప్రకటించబడడంతోటే ప్రథమంగా ముద్రించబడిన తొంభై వేలి ప్రతులూ కొద్ది రోజులలోనే చెల్లిపోయినవన్న విషయం భారతీయ పాఠకులకు ఆనక్తిదాయకం కాకపోదు! యర్మలోవా నాటకశాల ప్రదర్శించిన "హరిరామ్" అన్న నాటకం యీ నవలను అధాతం చేసుకొని తయారు చేయబడినదే.

మహత్తర భారత రచయిత ప్రేమ్‌చంద్ కృతులను విదేశాలలో అందరికన్నా మొట్టమొదట ఆదరణతో అధ్యయనం చేసినది సోవియట్ పండితులే. 'చెర్నొనీస్లియక్' అన్న ఉక్రేనియన్ సాహితీ పత్రిక, 1926 లోనే 'సాత్' అన్న ప్రేమ్‌చంద్ కథను ప్రచురించింది. కొంతకాలం గడిచిన తరువాత "నప్త-నరోజ్"అన్న ప్రేమ్‌చంద్ కథాసంపుటంమీద ఒకవ్యాసం అక్కడ వ్రాశారు.

దశాబ్దాల తరబడిగా ప్రేమ్‌చంద్ కృతులు విశేషాదరణను పొందుతున్నాయి. ఇతర దేశాల్లో ప్రఖ్యాతికెక్కిన విదేశ రచయితలలో ఆయన ఒకరు. వలస పరిపాలన యొక్క దారుణ బాధలకు గురియైన ప్రేమ్‌చంద్ - తమప్రతిభా సామర్థ్యాలన్నింటినీ సామాన్య భారత ప్రజల కంకితంచేసి, రైతులనూ, కార్మికులనూ, అభ్యుదయ శీలకమైన మేధావివర్గాన్ని తమ కృతులలో ప్రతిరూపించారు. కళావిషయికంగా వాటికున్న మహత్తర స్థానాన్నిబట్టి ఆ కృతులలో రచయిత చిత్రించిన సమన్వయల తీవ్రతను వాటి ప్రాముఖ్యాన్నిబట్టి ఆయనకు తమ ప్రజల భవితవ్యంపట్లగల ప్రగాఢ విశ్వాసాన్నిబట్టి ఆశాదృష్టిని బట్టి అవి ప్రజలను ఆకర్షించి వారి అభిమానాదరణలను చూరగొనగలిగాయి.

ఆయన రచనలలో అదినుండి ప్రధానంగా వ్యక్తమవుతున్నది సామాన్య ప్రజలపట్ల ఆయనకుగల గాఢమైన అభిమానం. ఆసామాన్య ప్రజల జీవితంనుండే ఆయన, తమ కథావస్తువులను స్వీకరించారు. వివిధ పాత్రలు జీవితంనుండి మలచబడినవే!

రైతుల జీవితాన్నీ, పట్నవాసాలలోని పేద ప్రజల జీవితాన్నీ, దిగువ శ్రేణి మధ్యతరగతి జీవిత సమస్యలనూ, చక్కగా ఆకళింపు చేసుకున్న ప్రేమ్‌చంద్. వాటిని ప్రతిరూపించి హిందీ, ఉర్దూ, సాహిత్యాలకు ఒక క్రొత్తదనాన్ని చేకూర్చారు. ఆధునిక భారత సాహిత్యానికి నిష్కళంక హృదయులైన కర్షక, శ్రామిక ప్రజలూ, బాధానష్టదృష్టులైన పీడిత ప్రజలూ పట్టుగొమ్మలై ఆయనదిద్దిన ఒరవడితో ఒక నూతన సాహిత్యరీతి ఆవిష్కృతమైంది. ఎటువంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ ఆయనసృష్టించిన పాత్రలు పట్టుదలను, సత్య సంధతను కోల్పోవు. అంతేకాదు నిరంకుశత్వం నశించి న్యాయం గెలిచి తీరుతుందన్న ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ, ఆనాడు భారతదేశంలో ప్రచలితమవుతున్న దేశభక్తి ప్రపూరిత స్వతంత్ర భావాలను, అన్ని జాతులూ, దేశాలు ఆత్మిక స్వాతంత్ర్యాన్నిపొంది ప్రవర్తనలో నాగరికంగా నడుచుకోవాలన్న ఒక విశ్వమానవ సామాజికతను, ఒక ఉన్నత మానవత్వాన్ని ప్రతిఫలింపజేస్తున్నాయి.

భారతీయ గ్రామజీవిత మహత్తర చిత్రణ

ప్రేమ్‌చంద్ తమ కృతులలో భారతదేశపు గ్రామీణ జీవితాన్ని మహత్తరంగా చిత్రించి, దానికి కావ్యత్వం, శాశ్వతత్వాలను సిద్ధింప జేశారు. పొలంలేని వ్యవసాయకూలీల కష్టాలు, పంటలు పండకపోవడం, కరువు కాటకాలు పొందులేని ఆర్థిక వ్యత్యాసాలు, వ్యాఘాతాలు, వాటికితోడు అగ్నికి ఆజ్యం పోసినట్టు పన్నుల దుర్భర భారం, అధికారుల నిరంకుశ రాక్షస వర్తన- వాటిలో ప్రతిఫలించని గ్రామీణ ఘట్టమన్నదే లేదు.

స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న దేశం, ఆ పోరాట విజయం - దాని మీదనే రచయిత దృష్టి యావత్తూ లగ్నమైంది. విముక్తి కోసం తెగించి పోరాడుతున్న ప్రజలూ, ఆ ప్రజల భావాలు, వాళ్ళ రాజకీయ దృక్పథాలే ఆయన కృతులలో ఆకర రూపాన్ని పొందాయి. 1920 నహాయ నిరాకరణోద్యమ కాలంలో, ప్రేమ్‌చంద్ స్వాతంత్ర్యోద్యమపు పిలుపందుకొని, నాటి తమ ప్రభుత్వోద్యోగానికి స్వస్తి చెప్పారు. ఉద్యోగానికి స్వస్తిచెప్పడంతో అనేక ఆర్థిక బాధలకు గురికావలసి వచ్చింది. అయినప్పటికీ ఆయన వాటిని లెక్క చెయ్యలేదు. 1928 - 1933 కల్లా స్వాతంత్ర్యోద్యమం ఒక నూతన స్థాయిని అందుకోవడంతో మునుపటిలాఆయన ఉత్సాహంతో, ఆ పోరాటంలోకిదూకి, అగ్రశ్రేణిలో విలిచి విముక్తిఉద్యమ యోధులలో ఒకరైనారు.

ఆ రోజులలోనే ఆయన సాహిత్య కృషి నిరవధికంగా కొనసాగింది. పెద్ద పెద్ద నవలలు, చిన్న కథలు, వ్యాసాలు పరంపరగా రచించారు. సినిమాలకు కథలమకూడా తయారు చేశారు. అభ్యుదయ సాహితివేత్తలందరినీ ఒక వేదికమీదికి తీసుకరావాలన్న సంకల్పంతో అనేకమంది రచయితలతో ఉత్తరప్రత్యుత్తరాలను నడిపారు. ఈ కృషికి ముఖవాణిగా ఒక ఉజ్వల సాహితీ పత్రికనుకూడా నడిపారు.

చివరి రోజులలో వ్రాసిన కృతులలో ఆయన ఉద్విగ్న కంఠం కొత్త చేవను సంతరించుకొని, మరింత స్పష్టంగా వినిపిస్తూ విశాల హృదయుడూ, ప్రజాస్వామ్యవాది పరమ కారుణికుడూ అయిన ఆ రచయిత కృషికి విజయ చిహ్నమవుతూ హిందీ ఉర్దూ సాహిత్యాలలో వాస్తవిక నృజనాత్మక రీతిని పరిపుష్టం గావిస్తున్నది.

నూతన సాంఘిక దృష్టి

సాంఘికంగా వున్న అనేక భ్రాంతులనుండి బయట పడిన తరువాత, ఆయన, 'గోదాన్'రచించారు(1936). కేవలం నీతిగా, నిజాయితీగా బ్రతికినంతమాత్రాన, వాస్తవమైన సుఖస్వాస్థ్యతలు లభించవనీ, నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించనిదే లాభంలేదనీ, సుఖ సంక్షేమాలకోసం పోరాటం అవసరమనీ ఆ నవలలోని పాత్రలద్వారా చెప్పించి, కార్యోన్ముఖతను ప్రబోధిస్తారు; ప్రదీపింప జేస్తారు. ఇందులోని ప్రధానపాత్ర హరి అప్పుఒక పేదరైతు. దరిద్రంతో వేగిపోతూ, మంచిరోజులు వస్తాయని తియ్యని కలలు కంటుంటాడు. ఏ ఒక్క స్వప్నమూ ఫలించదు. హరి నిజాయితీ కలిగిన మనిషి నిరాడంబరుడు. పరమ దయాళువు. ఇతరుల మంచిని కోరుతూ ప్రతిపనినీ ఆలోచించిచేసే నిలకడ కలిగిన నిండుదనంవున్నవాడు. అయినాసంఘం అయినను అనేక కష్ట నష్టంపశలకు గురి చేస్తుంది. న్యాయమన్నదే లేని గుడ్డిపులిలా హరి మీద విరుచుకపడుతుంది. అయినా ఆయన నిర్దాక్షిణ్యమైన యీ కఠినపరిస్థితులను ఎదుర్కొని, యీ కర్కశ సాంఘిక వ్యవస్థను మార్చను ఎంతమాత్రం ప్రయత్నించడు. అణచివేసే కర్కశ సాంఘిక వ్యవస్థ క్రింద నలిగి, దానికి బలియై పోతాడు.

ప్రేమ్‌చంద్ రచనలలోని వాస్తవికత, వాటి సాంఘికప్రబోధం, వేడివేడీ, హిందీ, ఉరుదూ సాహిత్యాలనేగాక యావద్భారత భాషలనూ, దేశీయ సాహిత్యాలను ప్రభావితం చేశాయి. జాతీయ వాస్తవిక రీతికి మూలస్తంభమైన ప్రేమ్‌చంద్ భారత రచయితలకు ఆచార్యుడై, యిప్పటికీ వారి మన్ననలను అందుకొంటున్నారు. ఆయన చూపిన ప్రజా సాహితీ సత్యం ప్రదాయాలు యీనాటికీ అనేకులకు శిరోధార్యాలవుతూ 'అభ్యుదయ మార్గము'గా వెలుగొందుతున్నాయి.

సాహిత్యాన్ని ప్రజాబహుళ్యానికి విలయినంత చేరువగా తీసుకపోవడానికి ప్రేమ్‌చంద్ సాయశక్తులాకృషి చేశారు. వ్యవహారంలోవున్న నిత్యం మాట్లాడుకోబడుతున్న హిందూస్థానీ భాషను స్వీకరించి ఆ భాషను హిందీ ఉర్దూ రెండు భాషలతో పొదిచేసి పెంచి - ఒక చక్కటి సమన్వయాన్ని కల్పించారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్టు యీ భాషలకొక సారళ్యాన్ని సిద్ధింపజేశారు. ఆయన భాషకూ, భావనకూ సామాన్యుడి సాహచర్యం లభించింది.

క్రొత్త పుట

పందొమ్మిదవ శతాబ్దంలో సాహిత్య జగత్తులో తలయెత్తిన స్వతంత్ర పోకడలు, ప్రేమ్‌చంద్ కృతులతో ఒక నూతన దశను అందుకొన్నాయి. హిందీ, ఉర్దూ సాహిత్యాలలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. సామాన్య ప్రజల ఆకాంక్షలనూ, అనుభూతులనూ, తమ రచనలలో ప్రతిఫలింపజేసి వాటికొక రూపాన్నిచ్చి ప్రేమ్‌చంద్ జాతీయ సాంఘిక విమోచనంకోసం పోరాడుతున్న ప్రజలచేతి వజ్రాయుధంలా సాహిత్యాన్ని మార్చివేశారు.

తనదేశంపట్ల, జాతీయ సంస్కృతిపట్ల మహాభిమానం కలిగిన యీరచయిత యితర యితర దేశస్తుల సంస్కృతినీ, యితర భాషలలోని ఉత్తమ రచనలనూ ఆకళింపుజేసుకొని వాటిపట్ల గౌరవాదరణాలను వెలిబుచ్చారు. బెర్నార్డుషా, అనటోవ్ ఫ్రాంస్, గాల్స్‌వర్దీ, సాదీ నుహాయుల కృతులను హిందీలోకి అనువదించారు. టాల్‌స్టాయ్ రచనలను హిందీ పాఠకప్రపంచానికి తెలిసారిగా పరిచయం చేసిందికూడా ఆయనే. మాక్సిం గోర్కీ ఆయన అభిమాన రచయితలలో ఒకరు. గోర్కీ కృతులకు ఆయన ఒక ప్రత్యేకస్థానంయిచ్చారు.

ప్రేమ్‌చంద్ వారసత్వంగా యిచ్చిపోయిన సాహిత్య నిధులు, ఒక్క భారతీయులకేగాక మానవకోటి కంతటికీ గర్వకారణమవుతున్నాయి.

పసందైన 14 వ సంయుక్త వారము.

రాజశ్రీ ప్రొడక్షన్స్

"శభాష్ రాముడు"

(తెలుగు)

సాగర్ అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

మార్కండేయ - వరంగల్.

(Nima) రాజశ్రీ రిలీజ్.

అద్భుత సన్నివేశములతో నిండిన ఉత్తమ సాంఘిక చిత్రము.

సుధాకర్ ఫిల్మ్స్

వచ్చిన కోడలు నచ్చింది

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, జమున, రేలంగి, కన్నాంబ, సి ఎస్. ఆర్, రాజనాల, సూర్యకాంతం, బాల రీటా మరియు వర్మ

దర్శకత్వం: యోగానంద్ పాటలు, సంభాషణలు: ఆత్రేయ సంగీతం: సుసర్ల.

త దుపరి మాత్రు:

సాగర్ మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

మోహన్ టాకీస్-నిజామాబాద్. మార్కండేయ-వరంగల్.

పూర్ణాధియేటర్స్ - వైజాగ్.

భ్రమియా విడుదల.

(Trunix)

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

వెంకటరమణ ఫిల్మ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతంరాఘవయ్య

సంగీతం: టి. వి. రాజు. మాటలు & పాటలు: సముద్రాల (జూనియర్)

దీపక్ మహల్ రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

[Nima] —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల

8 వ వారము

చందమామ ఫిల్మ్స్ వారి

సిపాయి కూతురు

(తెలుగు)

దర్శకత్వం: పి. చంగయ్య. బి. ఎ.

సంగీతం: ఎమ్. ఎస్. రాజు.

రీగల్ టాకీస్

హైద్రాబాద్.

శ్రీ ప్రభాత్ - నిజామాబాద్

—(పూర్ణా విడుదల)

నేటిరాత్రి నేటిరాత్రి

ఫిల్ మాలయ అండ్ ఎస్. ముఖర్జీవారి,

దిల్ దేకె దేఖో



తా: ఆషాఫారిఖ్, షమ్మికపూర్, సులోచన, రాజ్ మెహర, శాస్త్రి, రాజేంద్రనాథ్. ముంతాజ్ అలి, సురేందర్, సిద్ధు, మాలిక.

నిర్మాత: ఎస్. ముఖర్జి. దర్శకుడు: నసీర్ హుసేన్. సంగీతం: మిస్ ఉషా ఖన్న.

ప్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రెండు థియేటరులలోను సోమవారము నుండి 3 ఆటలు:

3-15, 6-30 మరియు 9-45.

[Trupix] —చిత్రకళా పిక్చర్స్ విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందాతీసికొనబడదు.

మేనేజరు

గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెనీహంగర్సు" అను నవలననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమేయున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు

గోలకొండ పత్రిక.

నేషనల్-ఎక్కో వారము
18వ. అక్టోబరు నుండి 24వ. అక్టోబరు వరకు

ఈ పండుగ కాలములో
ఒక మీ మైనా
నేషనల్ విక్రయ
రేడియోలో
మీ యింటిని సంగీతముతో
కలకలలాడేలా
చేసుకోండి



ఈ పండుగ కాలములో మీ కుటుంబములోని చాలా పిల్లలతరబడి ఆనందించేలా ఒక కానుకను యివ్వండి. వారికి ఒక చక్కని ఆల్-వేవ్ నేషనల్-ఎక్కో రేడియోను కొనిపెట్టండి! దానితో ఎంతో తక్కువ ఖర్చులో మీ కుటుంబములోని ప్రతి ఒక్కరు గంటల తరబడి సంగీత కార్యక్రమములను విని ఆనందించగలరు.

ప్రతి ఒక్కరు కొనగలిగేలా వివిధ ధరలలో అందమైన ఆల్-వేవ్ నేషనల్-ఎక్కో రేడియోలు దొరకుతాయి. ఈ క్రింద చూపబడిన మోడలుల నుండి మీకు నచ్చిన మోడలును దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో వ్యాపారివద్ద నేడే ఎన్నుకోండి!



మోడలు యు-717: 5 వాల్వులు, 3 బ్యాండులు ఎసి/డిసి సెట్. గోధుమ రంగు లేక్ లైట్ క్యాబినెట్. రు. 250/-: పేస్టెల్ క్రీమ్, నీలి లేక ఆకుపచ్చ రంగులలో రు. 280/-

మోడలు బి-717: 5 వాల్వులు. 3 బ్యాండులు డై బ్యాటరీ సెట్. గోధుమ రంగు లేక్ లైట్ క్యాబినెట్. రు. 250/-: పేస్టెల్ క్రీమ్, నీలి లేక ఆకుపచ్చ రంగులలో రు. 260/-



మోడలు 722: 6 వాల్వులు, 3 బ్యాండులు. మోడలు ఎ-722 ఎసి. సెట్: మోడలు యు-722 ఎసి/డిసి సెట్. రు. 335/-





మోడలు 730: 6 వాల్వులు, 8 బ్యాండులు, 'మేగ్నీ-బ్యాండ్' ట్యూనింగ్. మోడలు ఎ-730 ఎసి సెట్: మోడలు యు-730 ఎసి/డిసి సెట్. రు. 495/-

మోడలు బి-722: 5 వాల్వులు, 3 బ్యాండుల డై బ్యాటరీ సెట్. రు. 335/-



మోడలు ఎ-731: 7 వాల్వులు. 8 బ్యాండుల ఎసి సెట్. ఎంతో శ్రావ్యమైన ధ్వని. బ్యూర్డ్ ఎల్.ఎఫ్. స్టేజ్. నేషనల్-ఎక్కో రేడియోలలో మేటి అనతగ్గది రు. 625/-

అన్ని ధరలూ నెట్. పన్నులు అదనము. ఒక సంవత్సరము గ్యారంటీ.

నేషనల్ విక్రయ

రేడియోలు శ్రేష్ఠమైనవి
—అవి మాస్టర్ మైండ్ చేయబడినవి

జెనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
టాటా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13
ఫ్రేజర్ రోడ్, పాట్నా • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు
36/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • పోస్టియాన్ కాలనీ, చాందినీ చౌక్, ఢిల్లీ • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు

GRA. 9567

Edited Printed and published by N. Narotham Reddy M.A. for the Goikonda Publications Ltd at the Golkonda Patrika Printing PressHy'bad(A.P.)

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, అక్టోబర్ 20

ఉ॥ 6-30న వజాన్ [ఎ-కి], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, [విజయవాడనుండి రిలే], 7-00 తె॥వా, 7-15 బొడ్డపాటి సీతామహాలక్ష్మి: వయొలిన్ [విజయవాడనుండి రిలే], 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము వినోద తరంగిణి రచన: నిర్వహణ ఆర్-సి-వి-రెడ్డి, పారిశ్రామిక వార్తలు సినీగీతి [రి], 1-00 కర్ణాటక సంగీతగోష్ఠి, 1-30 తపర్డుక్ హుస్సేన్, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 ఉన్నతపాఠశాలకు [ఉర్దూ] 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి-

ప్రసారము 2 [తరువాయి]

3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు మనదేశపు రోగమనము: స్వాతంత్ర్య యుద్ధము రూపకం జరుగుతూన్న వస్తువహోలు పాఠశాలల నుండి వచ్చినవార్తలు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోకులకు, 7-00 తె-వా, 7-15 మరాటీ లోకులకు, 7-30 సాహిత్యనందిని సారస్వత కార్యక్రమము, తెలుగులో గేయకవులు ప్రసంగము, 7-45 లోకల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ], 7-50 ఉర్దూ కార్యక్రమము, 8-00 లోకులు కోరిన పాటలు [రి], 8-30 నేతి శ్రీరామశర్మ: వయొలిన్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 తపర్డుక్ హుస్సేన్, 9-45 తరుణ భారతి: స్వాగతం నిర్వహణ: ఎన్.వి. విఠల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాదు ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 ఎస్- ఎస్- రాజు, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2 [తరువాయి]

3-45 హైదరాబాదు ఎవలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాదు ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము పొలాలదున్నీ శ్రీ శ్రీ గేయము గోష్ఠి: రెడ్డి ఉత్పత్తి ప్రశ్నలు- జవాబులు పురాణ పఠనము ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె॥వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? నూతన వ్యవసాయ పరికరాలు సూచనలు, 7-30 హైదరాబాదు ఎవలె, 7-45 శాస్త్రీయ సంగీతము [రి], 8-00 హైదరాబాదు ఎవలె, 9-15 శాస్త్రీయసంగీతము [రి], 9-30 హైదరాబాదు ఎవలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, వాద్యసంగీతము, 6-40 భక్తిరంజని: ప్రయాగ రంగదాసు కీర్తనలు, 7-00 తె॥వా, 7-15 బొడ్డపాటి సీతామహాలక్ష్మి: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [హైదరాబాదునుండి రిలే], 1-00 పేరంటము, స్త్రీల కార్యక్రమము పాట శ్రోతల వేదిక యువతీ సమస్యలు జానపద గేయము మంగళం, 1-30 శాస్త్రీయ సంగీతము, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు [హైదరాబాదునుండి రిలే], 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని, సారస్వత కార్యక్రమము [హైదరాబాదునుండి రిలే], 7-45 బాలబృందం పాటలు: జానపద గేయాలు, 8-00 బొడ్డపాటి సీతామహాలక్ష్మి: వయొలిన్ 8-30 కల్పలతం: శ్రోతలు కోరినపాటలు (రి), 9-00 అం-వా, 9-15 పదాలు. శ్రీపాద వివాకపాణి [ఎ.కి] 9-30 ఎల్ ఆర్ వాద్యబృందము, 10-00 పి-లీ- [ఎ.కి], 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఖనిజాల ఉత్పత్తిలో రేడియో ఐసొటోపుల ఉపయోగం

న్యూయార్క్, అక్టోబరు 18

ముడి పదార్థాలలో నుంచి ముఖ్యలోహాలను విడదీయటానికి రేడియో ఐసొటోపులను అమెరికన్ శాస్త్రజ్ఞులు జయప్రదంగా ఇప్పుడు ఉపయోగిస్తున్నారు. అమెరికా అంతర్జాతీయ శాఖలో మైన్సుబ్యూరోలో గనులవిభాగంకు చెందిన శాస్త్రవేత్తలు మామూలు విధానంలో తీయటం వ్యయప్రయాసలతో కూడి ఉంటున్న సందర్భాలలో లోహాలనుండి ముడిపదార్థాలను వేరు చేయటానికి కోబాల్టు, ఇనుము, సత్తు, బెరీలియం ఐసొటోపులు ఉపయోగిస్తున్నారు.

యూటా రాష్ట్రంలో సాల్ట్ లేక్ నగరంలో గల ఈ శాఖ శాలూకు రేడియో ఐసొటోపుల లేబరేటరీలో ప్రస్తుతం జరుగుతున్న లోహశాస్త్రం సంబంధమైన పరిశీలనలను బట్టి, ఏ లోహం కోసం పరిశీలన జరుపవలిస్తే దానికి సంబంధించిన ఐసొటోపులను ఉపయోగించటంవల్ల కాలమూ ఖర్చు కలిసి వస్తుందని తెలిసట్లు ఈ అధికారులు తెలిపారు.

పరమాణు రియాక్టరులో లోహాలను లొంబార్డు చేయటంవల్ల తయారయ్యే పరమాణుశక్తి పూరిత పదార్థాలే రేడియో ఐసొటోపులు- ఈ రేడియో ఐసొటోపులుగా మారినప్పుడు కూడా ఆ లోహం రసాయనిక ధర్మాలు దాని మామూలు పరిస్థితిలో ఉన్నవాటికి తిన్నంగా మారవు. కాగా వీటి ఉనికి ప్రదేశాన్ని రేడియేషన్ మానిటరింగ్ తో కనిపెట్ట వచ్చును- కనుక, కోబాల్టు 60 రేడియో ఐసొటోపునే తీసుకొన్నట్టయితే దాని నిమామూలు కోబాల్టు లోహంతో కలిసి ఉన్న పదార్థంతో కలవవచ్చును. ఆ కరువాత క్రమక్రమంగా గైగర్ కౌంటర్లు, స్కింటిలేటర్లు వగైరా పరికరాలతో లోహాన్ని ముడి పదార్థము నుంచి విడదీయటం ప్రారంభం అవుతుంది. ఈ విధంగా, మామూలు కోబాల్టు వివిధ దశలలో ఎట్లా పరికిస్తే యిస్తుందో తెలుసుకోటానికి పరిశీలకులకు అవకాశం కలుగుతుంది.

ఈ రంగంలో జరిగిన ప్రాథమిక పరిశీలనలను బట్టి ఖనిజ పరిశ్రమల [గని పరిశ్రమలు] లలో రేడియో ఐసొటోపులు విలువైన ఉపయోగాలు తెలియవచ్చినవి. ప్రయోగానికేగాక, ప్రాసెస్-కంట్రోలు పద్ధతికి, వ్యాపారరీత్యా జరిగే మిల్లింగ్, శుద్ధి కార్యాలకు కూడా రేడియో ఐసొటోపులు ఉపయోగపడగలవని తేలింది. ఇంతకంటేముఖ్యమైన విషయం రేడియో ఐసొటోపులులోహశాస్త్ర రంగములో శాస్త్రజ్ఞులు కొన్నికొత్తఖనిజ పద్ధతులు కనుగొనడానికి దారి తీస్తున్న విమామూలు పద్ధతులలో గిట్టుబాటు గాని సందర్భాలలో అయా పదార్థాలను కాకగా మళువుగా ఉపయోగించుకోటానికి ఈ కొత్త పద్ధతులు ఉపయోగపడతవి-

రేడియో ఐసొటోపులు ఇప్పటికే కొన్ని పరిశ్రమలలో ట్రేసర్ [జాడ కనుగొనే] సాధనంగా విరివిగా ఉపయోగపడుతున్నవి- వైద్య, వ్యవసాయ రంగాలలో జీవశాస్త్ర క్రియలలో కూడా రేడియో ఐసొటోపులు ఉపయోగపడుతున్నవి. పాల్టు లేక్ నగరపు లేబొరేటరీలో ఉపయోగిస్తున్న "కోబాల్టు60", "జిరన్59", "నికెల్ 63", "బెరీలియమ్ 71" రేడియో ఐసొటోపులను అమెరికా పరమాణు శక్తి కమిషన్ శాలూకు ఓక్ రిడ్జి [టెన్నెసీ] సంస్థ అందజేసింది.

కోబాల్టు, ఇనుము, బెరీలియం, నికెల్ ఐసొటోపులను, సంశ్లిష్టమైన ద్రవపదార్థాలలోని "సాల్వెంట్-ఎక్స్ట్రాక్షన్" [కలగిఉన్న పదార్థాన్ని వేరు చేసేపద్ధతి] ద్వారా లోహాలను విడదీసి వీటి ప్రతిక్రియలను, ఉపయోగాలను పరిశీలించి చూస్తున్నారు- ఇది కొత్తపద్ధతి-ఇందులో అగ్గానికుసాల్వెంటును ఉపయోగించి ఆసేక లోహాలు కలగిఉన్న ద్రవణంనుంచి కావలసిన లోహాన్ని వేరుచేస్తారు.

రేడియో ఐసొటోపులవల్ల పరిశోధన త్వరితగతిని, చాలా కచ్చితంగా ఫలితాలు కనిపెట్టే వీలున్నందున పరిశోధనకు ఇవి చాలామంచి సాధనమని లోహశాస్త్రవేత్తలంటున్నారు- ఇప్పటివరకు ఈపనికి మామూలు రసాయనిక పరిశీలనా పద్ధతులను ఉపయోగిస్తూ వచ్చారు. ఈపాతపద్ధతులు ఇంత కచ్చితమైన ఫలితాలు చూపకపోగా వ్యయ పూరితమైనవికూడా.

ఈనిపయంలో ఇంతవరకూ జరిగిన ప్రయోగ ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నవని ఈ బ్యూరో అధికారులకు తెలిపారు- వీడియం, వీసియమ్, స్కాండియం లోహాల ఐసొటోపులు కూడా కావాలని అడిగారు- రక్షణ, పరమాణు శక్తి కార్యక్రమాలలో ఈ లోహాం పసొటోపుల అవసరం చాలా ఉన్నది- వీటిని ముడి పదార్థంనుంచి తీయటం కష్టమైన పని కూడా-

పాల్టు లేక్ నగరంలో ఈ లేబరేటరిని 1959 మే నెలలో ఏర్పాటు చేశారు- ఖనిజాలు, ఖనిజ ఇంధనాల కోసం ఈ బ్యూరో శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేసే ఉటువంటి లేబరేటరీలు అయిదు ఉన్నవి- మిగతా వాల్టు బార్ట్సువిల్ [ఓక్లహామా]; రీనో [నెవాడా]; అల్బానీ [ఆరెగాన్]; రోలా [మిస్సోరీ] లలో ఉన్నవి-

క్రొత్త ప్రపంచ వింత అణుహిమవిచ్ఛేదక నౌక

"లెనిన్" విశేషాలు

నలభై రెండు సంవత్సరాల క్రితం విశాలమయిన సేవానదిలో ఆరోరా యుద్ధనౌక యెక్కడయితే నిలబడి ఫిరంగులను పేల్చిందో సరిగ్గా అక్కడే అణుహిమ విచ్ఛేదక నౌక "లెనిన్" సెప్టెంబరు 12వ తేదీన లంగరు వేసింది. శాంతియుత ప్రయోజనాల కోసం నిర్మింపబడిన మొట్ట మొదటి అణు నౌకయిది.

లెనిన్ ప్రాణు లేవుపట్టణం- శక్తివంతమయిన హిమవిచ్ఛేదక నౌకలనేకం యీ రేవునుండి ఉత్తర ధ్రువ యాత్రికు లయలు దేరాయి. కాని ఇప్పుడిక్కడినుండి అయలు దేరిన "లెనిన్" అణుహిమ విచ్ఛేదక నౌక ప్రపంచానికే మొట్ట మొదటిది

అణుహిమవిచ్ఛేదక నౌక "లెనిన్" అడ్మిరాల్ టస్కీ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మింపబడింది. ఈ నౌక నిర్మాణం 1956 అక్టోబరు 5వ తేదీన ప్రారంభమయింది సోవియటు దేశంలోని 500 సంస్థలు ఈ నౌకా నిర్మాణంలో పాల్గొన్నాయి-

ఇప్పుడు అణుహిమ విచ్ఛేదక నౌక "లెనిన్" పూర్తయి ప్రయాణాన్ని జరుపుతున్నది- దానిని వివరాలిచ్చి; డిస్ప్లేస్ మెంట్ బరువు 16.000 టన్నులు. స్థూలభాగం [హల్] పొడవు 133 మీటర్లు, వెడల్పు దాదాపు 28 మీటర్లు, ఎత్తు 16 మీటర్లు పూర్వపు హిమవిచ్ఛేదక నౌకలకు ప్రతి 24 గంటలకు 70 టన్నుల మాత్రమేగాని, 150 టన్నుల బొగ్గుగాని అవసరమవుతూ ఉండేది- కాని "లెనిన్" హిమవిచ్ఛేదక నౌకకు కొన్ని దశల్ల గ్రాముల అణు ఇంధనం మాత్రమే సరిపోతుంది.

ఈ నౌకకు బలమయిన హిమవిచ్ఛేదక శక్తి ఉన్నది- పూర్వపు హిమవిచ్ఛేదక నౌకలు సంవత్సరంలో కొంత కాలంమాత్రమే హిమమయ ప్రాంతాల్లో ప్రయాణం చేయగలిగేవి. "లెనిన్" హిమవిచ్ఛేదక నౌక అంతకు రెట్టింపు కాలం ప్రయాణం చేయగలుగుతుంది. చాలా వేగంగాగూడ పోగలుగుతుంది రెండుమీటర్ల దళపరిగల మంచునైనా యీ నౌక ఛేదించుకొని ముందుకు పోగలుగుతుంది అది ఉన్నత ఆకాశరేఖల వైపుకు గూడా పోగలదని చేరే చెప్పనవసరం లేదు. ఈ నౌక ఉత్తర ధ్రువం వైపుకు చొరుచుకొని పోగలదు-

నిర్దేశింపబడిన మార్గంలో ప్రయాణం చేయడానికి వీలుగా ఉంచేటట్టు యీ నౌకలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడ్డాయి- ఈ పద్ధతుల మూలంగా నౌక మంచులోంచి సులభంగా చొరుచుకొని పోగలుగుతుంది-

నీరు లోపలికి వచ్చినా మునిగిపోకుండా ఉండేందుకు యీ నౌక స్థూలభాగం పదకొండు నీరు చొరకుండా ఉండే విడివిడి కోశాలుగా యేర్పాటు చేయబడ్డది- రెండు కోశాలలోకి నీరు యేవిధంగానైనా వచ్చేసినా నౌక మునిగిపోకుండా తేలుతూనే ఉంటుంది-నౌక స్థూలభాగం కొత్త రకం అతి గట్టిదైన ఉక్కుతో నిర్మింపబడి ఉండడంవల్ల యెంతటి పెద్ద మంచుదిబ్బలైనా సరే దానికి ప్రమాదాన్ని కల్పించలేవు.

దీంలో అమర్చబడిఉన్న రేడియో ప్రసార, గ్రాహమే యంత్రపరికరాల ద్వారా వానికులు ప్రయాణ సమయాలలో తీర ప్రాంతాలతో సంబంధాలను ఉంచుకొనగలుగుతారు నౌకమీద టెలివిజన్ కెమేరా ఉమర్చబడిన ఒక హెలికాప్టర్ ఉన్నది- ఈ హెలికాప్టర్ మీదినుండి మంచు పరిశీలింపబడుతుంది-ఈవిధంగా నౌక పోయే మార్గంలోని మంచు స్థితిని గురించి రేడియో ద్వారానే గాక, టెలివిజన్ యంత్రం పంపే చిత్రాల ద్వారాకూడా సమాచారంలభిస్తుంది-

కాలాకాలంవరకు రేవుకు రాకుండా వానికులు నౌకలో ఉండవలసివస్తుంది గాబట్టి వారి సౌకర్యాల కోసం యెక్కువశ్రద్ధ వహింపబడింది- నౌకలో మొత్తం 900 గదులు ఉన్నాయి-వాటిలో సాధ్యమైన సౌకర్యాలన్నీ యేర్పాటు చేయబడ్డాయి-

హిమవిచ్ఛేదక అణు నౌక "లెనిన్" ఇప్పుడు బాల్టిక్ సముద్రములో ప్రయాణం చేస్తున్నది-

మానవుల మధ్య అంతరాలు

తగ్గించాలని జార్జిలాడ్జి అభిప్రాయం

శాన్ జాన్ [పూర్టోరికో], అక్టో 18

మానవులమధ్య హెచ్చు తగ్గులు అంతమొందించవలసిన సమయం ఆసన్నమయింది అని అంతర్జాతీయ వ్యవహారాల అసిస్టెంటు సెక్రటరీ జార్జి సి-లాడ్జి ఒక సమావేశంలో ఇక్కడ అభిప్రాయం వెల్లడించాడు-

"మానవుల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకోటం మీద నే వ్యవచపు మనుగడ ఆధారపడి ఉన్నది. అసహనానికి సంబంధించిన అంతరాలు ఈ సంబంధాలకు అడ్డుగోడలుగా నిలిచినవి. ఈవిధమయిన అసహనం అంతం కావాలి" అని ఆతడన్నాడు.

"మానవ జాతి అవతరించినవాటి నుండి ఈ హెచ్చు తగ్గులు లోతుగా పాతుకపోయినవి, ఈ దుర్గుణం ఎప్పుడూ మనల్ని వెన్నాడుతూ నేవస్తున్నది ఇది ప్రతివర్గంలోనూ ప్రత్యక్షమవుతున్నది ఇది మానవుని వైఖరుగుణంగా నిలిచిపోయింది

"మానవునిలో అసహనానికి ఎన్నో కారణాలు ఉన్నవి- వీటిలో కొన్ని జాతి, మత, వర్ణ, లింగ, రాజకీయ, స్థల భేదాలు మనకు బాగా పరిచయమయినట్టివి- ఇట్టివే ఇంకెన్నో ఉన్నవి,"

నేడు వర్ణభేదం మరింత తీవ్రరూపములో ఉన్నదని,మత భాషా,సాంస్కృతిక, రాజకీయ, జాతివిభేదాలుకూడా దీనికి తీసిపోవని ఆయన చెప్పాడు

"సహనం నేర్చుకోవాలి దీన్ని జాగ్రత్తగా అలవరచుకోవాలి- దీన్ని అలవరచుకోలేకపోతే అసహనముతో అల్లకల్లోలమయిపోతాము" అనిలాడ్జి వక్కాణించాడు-

స్వతంత్ర పార్టీకి ఇంకా బాలారిష్టాలు తప్పలేదు

ఎందర్కు ప్రముఖులున్నా దాని వ్యవహారం ప్రజలకు బోధపడని పరిస్థితి

హైదరాబాద్, అక్టో 18

ఇటీవలగా యేర్పడిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో బాలారిష్టదోషాలు ఇంకా గడవనట్లు కనిపిస్తున్నదని ఎ-ఎన్-ఎస్- విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈమధ్యనే రంగా భవన్‌లో మాజీ స్టేట్సు సెక్రటరీ శ్రీ వి-వి- మీనన్, ఆచార్యరంగా స్వతంత్రపార్టీ కార్యకర్తలు అభిమానుల రహస్య సమావేశములో ప్రసంగాలుచేశారు. తర్వాతనే డా॥ ఎం- చెన్నారెడ్డి, గౌతులచ్చన్న లు నాయకత్వానగల ఎస్-డి-పి లోని డెమోక్రాటిక్ వర్గం స్వతంత్రపార్టీలో చేరిపోయింది- దీనితో శాసనసభలో కొంతబలం చేకూరింది-

అయితే అసలు హైదరాబాద్‌లో స్వతంత్రపార్టీ ఎలా ఉద్భవించిందో, అందులోనివ్యక్తులెవరెవరో ప్రజలకేమి తెలియదు- ఇప్పుడు డా॥ చెన్నారెడ్డి లచ్చన్నవంటి నాయకులు దానిలో చేరినప్పటికీ స్వతంత్రపార్టీ ఆనుపానులేమిటో ప్రజలకు అర్థంకావడం లేదు.

స్వతంత్రపార్టీ ప్రచారకులు ముఖ్యముగా సహకార వ్యవసాయం, భూసంస్కరణలు, పారిశ్రామికీకరణలు ప్రధాన సమస్యలుగా చేపడుతున్నారు వారిముఖ్యమయిన వివాదం "కుటుంబాన్ని కమతాన్ని రక్షించాలి" అనేనే అని తేలుతున్నది.

ఒకవంకసోషలిస్టునాయకుడు డా॥ రామమనోహర్ లోహియా, పి ఎస్ పి నాయకులు, ప్రధాని శ్రీ నెహ్రూలు కూడా స్వతంత్రపార్టీని దాని రంగాన్ని పరిమితపరిచి అది కన్సర్వేటివ్-అభివృద్ధి నిరోధక వర్గాల కూటమి అంటున్నారు. (ఎ-ఎన్-ఎస్)

ఆసవారిష్టములపై నిషేధం తొలగించాలి

విజయవాడ, అక్టో 18

ఆయుర్వేదౌషధములయిన ఆసవారిష్టములు నిరపాయ కరమైనవి; అవి మత్తునిచ్చునట్టి మందులుగావు- ఆసవారిష్టములు వ్యాధులను వయము చేయటయేగాక వ్యాధులను రాకుండా చేయునట్టివి- ఆంధ్ర వైద్యుల ఆందోళన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వీటిపైగల నిషేధం రద్దుచేసినది. ఈ నిర్ణయమునకు ఆయుర్వేద వైద్యులెల్లరూ యెంతో సంతోషించగా- కేంద్ర ప్రభుత్వం "1955 మెడిసినలు అండు టాయిలెట్ వస్తువుల తయారీ చట్టంక్రింద వీటి తయారీపై తిరిగి నిషేధం యేర్పరిచింది. అందువలన ఆసవారిష్టముల తయారీపైగల నిషేధం తొలగించ గోరుచున్నామంటూ ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి డా॥ ప్రకాశచంద్ర శతపథి మహామండలి పక్షాన ప్రధాని పండిత నెహ్రూకు ఒక విజ్ఞప్తిని 12వ తేదీన పంపినారు

...

అఖిల భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు మహ్మద్ ఇస్మాయిల్ నవంబరులో తన ప్రచార వ్యాటనపై హైదరాబాదుకు రానున్నాడు.

డా॥ లక్ష్మీపతి కార్యక్రమాలు

ఆయుర్వేద బోర్డుకు సంబంధం లేదని ఒక ప్రకటన

గుంటూరు, అక్టోబరు 18

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు, ఆంధ్రాయుర్వేద బోర్డు సభ్యులు రామామోహన ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ అగు డా॥ డి. రంగాచార్యులు ఇలా ప్రకటిస్తున్నారు:

"ఆంధ్ర దేశము నందనేక లోట్ల గురుకులములు, ఆరోగ్య కేంద్రములు స్థాపింపబడుతున్నట్లు డా॥ లక్ష్మీపతి గారు ఆంధ్రాయుర్వేద బోర్డు అధ్యక్షులుగా ప్రోత్సహిస్తున్నట్లు తెలియవచ్చినది. ఆరోగ్య కేంద్రములు, గురుకులములు బోర్డులో అనుమతించబడిన గాని స్థాపింపవలసువడదు. వీటి పాఠ్య విధానము, బోధనారీతిని గూర్చి బోర్డుచే నియమితమైన కమిటీ పర్యవేక్షణ జరిపి, బోర్డునకు నివేదించిన విదప ఆయుర్వేదబోర్డు చర్చించి, అనుమతించిన గాని వీటి స్థాపన జరుగనేరదు.

గవర్నమెంటుఆర్డర్లను ఉదహరిస్తూ బోర్డు అధ్యక్షులైన డా॥ లక్ష్మీపతి గారు వీటిని బోర్డు ప్రమేయము లేకుండా తన వ్యక్తిగత హోదాలో జరుపబూనడం అనుచితమయిన పని. గురుకులముల స్థాపన ఆరోగ్య కేంద్రాల స్థాపన గూర్చి గవర్నమెంటు జీవోలను ప్యాసుచేసి, బోర్డుఅంగీకారముపైనగాని యివి ఆచరణకు రావని నిష్పక్షము చేసియున్నది. ఆయుర్వేదబోర్డు సమ్మతిని గయికొనకుండా, యిట్టి పథకములను గూర్చి గవర్నమెంటుద్వారా యేవిధమయిన ప్రణాళికను, వివరణను ఇయ్యరాదనీ ఆయుర్వేద బోర్డు అధ్యక్షులయిన డా॥ ఆచంట లక్ష్మీపతి గారిని ఆయుర్వేద బోర్డు ది 30-12-58 సమావేశంలో కోరింది. గ్రామీణ చికిత్సా కేంద్రములను ఎత్తివేయవలసినదిగా కూడా 30-12-48 బోర్డు సమావేశంలో తీర్మానించడం జరిగి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ప్రభుత్వం బోర్డు తీర్మానము ప్రకారం "విలేజ్ వైద్య ట్రైనింగు"ను రద్దు చేశారు. ఐనప్పటికీ శ్రీ లక్ష్మీపతిగారు గ్రామీణ చికిత్సా కేంద్రాలను, గ్రామారోగ్య కేంద్రాలను, గురుకులాలను స్థాపించ దలచినటుల ప్రచారంచేయుచున్నారు. వలుచోట్ల స్థాపించినటుల తెలుపుతున్నారు. వీరి యీ కార్యక్రమాలకు బోర్డు సమ్మతి లేదని తెలియజేయుచున్నాను. ప్రభుత్వం కూడా బోర్డు సమ్మతి పొందని యీ కార్యక్రమాలనుఅరికట్టాలనికోరుతున్నాను. ఈ కార్యక్రమాల సందర్భంలోజరిగిన పరామర్శకూడా యీ బోర్డుకు సంబంధించినవి కావు".

మాజీమేయర్‌పై కేసు కొట్టివేత

హైదరాబాద్, అక్టోబర్ 18

"మెట్రిక్ పథాయ్ - మర్" అను సంస్థ ప్రిన్సిపాల్ మహ్మద్ ఇబ్రాహీం తన సంస్థకు చెందిన ఒక అడ్వర్టైజ్‌మెంటును చెరివేసి సున్నం పూశారన్నందుపైయింటుపై విచారించి వాల్లు వీటీ మేజిస్ట్రేటు శ్రీ టి. వి. నరసింహారావు మాజీమేయర్ శ్రీ వి-కిషన్‌లాల్‌ను మరి ముగ్గుర్ని నిర్దోషులుగా విడిచి పుచ్చారు

మహ్మద్ ఇబ్రాహీం ఉంటున్న ఇల్లును శ్రీ కిషన్‌లాల్ కొన్నారు. పాత అద్దె బకాయిలనాయనతో కోరుకోగా కిరాయిదారులను తొలగించాలని కూడా కేసుపెట్టారు. కేసు నడుస్తున్న సమయంలో ఇబ్రాహీం సంస్థకు చెందిన అడ్వర్టైజ్‌మెంటుమీద సున్నం పూశారనీ దాన్ని తిరిగి ఇబ్రాహీం కడిగివేశాడు. తిరిగి దానిపై ఆయిల్ పెయింటు పూయబడిందట.

శ్రీ కిషన్‌లాల్ తరపున శ్రీ మనోహరాలాల్ సక్సేనా, వాదిపక్షాన విలాయత్ అలీ వకాలు వాదించారు.

డబ్బు స్వాహాకు ఖైదుశిక్ష, జరిమానా

వెంకటాచలం అండ్‌సన్స్ కంపెనీలో ఉద్యోగి శ్రీ బి. విఠల్‌రావు ప్రైవేట్ వి-డబ్ల్యు-డి- మెకానికల్ ఇంజనీరునుండి చెక్కుద్వారా ధనం తీసుకురమ్మని పంపగా దాన్ని వసూలు చేసుకొని ఆతడు వాడుకొన్న కేసులో 4వ సిటీ మెజిస్ట్రేట్ ఆ ఉద్యోగికి 3 నెలల కఠినశిక్ష, రు 100 జరిమానా విధించారు.

రాష్ట్రంలో 25 సహకార కేంద్ర బ్యాంకులు

జరుగుతున్న వ్యాపారం విలువ 14 కోట్లు!

హైదరాబాద్, అక్టో 18

ఆంధ్ర ప్రదేశ్‌లోని సహకార కేంద్ర బ్యాంకుల సమావేశం హైదరాబాద్‌లో యీనెల 24, 25 తేదీల్లో జరుగుతుంది.

సహకార సంస్థల్లో రాష్ట్రపతి నిధ్యం, నామినేషన్లు నామినేషన్ల డైరెక్టర్ల అధికారుల గురించిన విషయాలు జాతీయాభివృద్ధి కౌన్సిల్ తీర్మానం ప్రకారం కొత్త సహకార విధానం మున్నగు నవి అజెండా అంశాలు.

తెలంగాణ ప్రాంతంలోని సభ్యులకు వరదపరిమితి నిర్ణయం, స్వల్ప వ్యవధి మీడియం తరగతి, ఫంపాయ ఋణాలను ఇవ్వడానికి టార్గెట్లు, బ్లాక్ ప్రాంతంలో సహకార సంఘాల ద్వారానే వరదపరి సౌకర్యాలు కల్పించడం మున్నగు అంశాలు కూడా పరిశీలింపబడుతాయి.

రాష్ట్రంలో 25 సహకార కేంద్ర బ్యాంకు లున్నాయి. [ఆంధ్ర 15, తెలంగాణ 10]. వీటి ద్వారా ఆంధ్రలో 10 కోట్లు, తెలంగాణలో నాల్